జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 24, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# పరిగిలో వీధి కుక్కల బీభత్సం...

**- మున్సిపల్ యంత్రాంగం ఎక్కడ? స్థానికుల ఆవేదన.!**



పరిగి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):పరిగి పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతూ ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా బీసీ కాలనీలో చోటుచేసుకున్న తాజా ఘటన స్థానికులను తీవ్రంగా కలవరపరిచింది. సోమవారం మధ్యాహ్నం నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి చేయడం తీవ్ర ఆందోళనకు దారితీసింది.స్థానిక నివాసి బాలయ్య కుమార్తెపై అకస్మాత్తుగా విరుచుకుపడ్డ కుక్క, చిన్నారి ముఖ భాగాన్ని కరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. రక్తస్రావం ఎక్కువగా కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చిన్నారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది.

వివరాలు13లో..




## ప్రజలకు కష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది
# కమ్యూనిస్టు పార్టీ మాత్రమే

-ఎర్రజెండా పుట్టిందే పేదవాడి కోసం కాబట్టి మనం ఎర్రజెండాను కాపాడుకోవాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

- మున్సిపల్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని హైదరాబాద్ లో ధర్నా

- పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి) ప్రజలకు కష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రంలో జి.హెచ్.ఎం.సి కార్పొరేషన్లతో పాటు మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, ఔట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనం కింద ప్రతినెల రూ.26వేలు ఇవ్వడంతో పాటు పర్మినెంట్ కార్మికులకు నాలుగు

## ప్రమాదకరంగా తెరిచి ఉంచిన
# మ్యాన్ హోల్స్

**-ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?**

**-వాహనాల రాకపోకలకు ఇబ్బంది**



మేడ్చల్, మార్చి 23 (ప్రజాజ్యోతి): గత కొద్దిరోజులుగా ప్రమాదకరంగా సిసి రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వలన మైసమ్మ గూడా లోని స్థానికలు, హాస్టల్లో ఉండే విద్యార్థులు, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధి గుడ్లపోచంపల్లి డివిజన్ లోని మైసమ్మగుడలో సీసీ రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. మైసమ్మ గుడలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి పోచమ్మ ఆలయానికి వెళ్ళే దారిలో సీసీ రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల ఆ దారిలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఆ దారిగుండా రెండు మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి. దీంతో వాటి నుండి

## చర్చి కాలనీలో అభివృద్ధి పనుల విషయంలో
# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**- చర్యలకు ఆదేశించిన వాటర్ వర్క్స్ ఎండీ**

**- తక్షణమే పనులు చేపట్టాలని కోరిన పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ మార్చ్ 23 ప్రజా జ్యోతి ఉప్పల్ డివిజన్ లోని చర్చి కాలనీలో నిధులు మంజూరైనప్పటికి డ్రైనేజీ నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టలేదు.సోమవారం చర్చి కాలనీలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్

# అభాగ్యులకు కె ఎల్ ఆర్ ట్రస్ట్ ఆపన్న"హస్తం'

- మాతృదేవోభవ అనాథాశ్రమానికి రూ. 10లక్షల వితరణ
- జీవితాంతం పేదలకు సహాయం అందిస్తా: కిచ్చెన్న
- ఐరన్, మెటీరియల్ అందటంపై నిర్వాహకులు గిరి కృతజ్ఞతలు
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



# మార్కెట్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తపై నిరసనలు



**బోయినపల్లి, మార్చి 23.(ప్రజా జ్యోతి):** దేశంలోనే అతి పెద్ద మార్కెట్ యార్డ్‌గా పేరుగాంచిన బోయినపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మార్కెట్ యార్డ్‌లో గత రెండు నెలలుగా టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోవడంతో హమాలీలు, వ్యాపారస్తులు, వివిధ సంఘాల నాయకులు సోమవారం భారీగా నిరసన చేపట్టారు. మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు టి. ఎన్. శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమా దేవేందర్ ఆధ్వర్యంలో ర్యాలీగా మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో చెత్త గుట్టలు పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి, హమాలీలు, రైతులు, వ్యాపారస్తులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త కారణంగా కొనుగోలు దారులు కూడా మార్కెట్‌కు రావడం తగ్గిందని తెలిపారు. తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పన్నులు చెల్లించబోమని హెచ్చరించారు. చెత్తను వెంటనే తొలగించకపోతే దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది హమాలీలు,వ్యాపారస్తులు పాల్గొన్నారు. మాజీ ఛైర్మన్ టి. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్'లో ఈ మార్కెట్ యార్డ్ ప్రాముఖ్యతను ప్రస్తావించినప్పటికీ, ప్రస్తుతం యార్డ్‌లో ఏర్పడిన చెత్త సమస్య దుర్దశను ప్రతిబింబిస్తోందని విమర్శించారు.

**నిధుల కొరత వల్ల ఆలస్యం: ఛైర్మన్**

మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ యార్డ్‌లో చెత్తను తరచుగా తొలగించే చర్యలు తీసుకుంటున్నామని, అయితే ప్రభుత్వ నిధుల కొరత వల్ల కొంత ఆలస్యం జరుగుతోందని తెలిపారు. తాను వ్యక్తిగతంగా నిధులు ఖర్చు చేసి చెత్త తొలగించే పనులు చేపడుతున్నానని పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చేస్తామని చెప్పారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడుతూ నిధుల కొరత కారణంగా సమస్య తలెత్తిందని, త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందని తెలిపారు.

# ప్రమాదకరంగా తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్

## - ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

## - వాహనాల రాకపోకలకు ఇబ్బంది



**మేడ్చల్, మార్చి 23 (ప్రజాజ్యోతి):** గత కొద్దిరోజులుగా ప్రమాదకరంగా సిసి రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వలన మైసమ్మ గూడా లోని స్థానికులు, హాస్టల్లో ఉండే విద్యార్థులు, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధి గుండ్లపోచంపల్లి డివిజన్ లోని మైసమ్మగుడలో సీసీ రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. మైసమ్మగుడలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి పోచమ్మ ఆలయానికి వెళ్ళే దారిలో సీసీ రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల ఆ దారిలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఆ దారిగుండా రెండు మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి. దీంతో వాటి నుండి తీవ్రమైన దుర్వాసన వెలువడుతుండడంతో ఆ దారిలో వెళ్లే ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల రాత్రి సమయాల్లో వాహనదారులు, పాదచారులకు ప్రమాదాలలు సంభవించే అవకాశాలున్నాయి. గత కొన్ని రోజులుగా మ్యాన్ హోల్స్ తెరిచి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎరుకైన దారులతో ఇబ్బంది పడుతున్న మైసమ్మగుడా వాసులు సీసీ రోడ్లపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల అదనపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి సదరు మ్యాన్ హోల్స్ కు మరమ్మతులు చేపట్టి సరిచేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# అన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్ కు ఇచ్చే నివాళి

## - సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ మరియు భగత్ సింగ్ మార్గ్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ నేటి యువత కుల, మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రజల హక్కులను కాపాడబడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వంతో బతకాలని కోరుకొని ఆరోజు భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అని అన్నారు. అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి, మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారి ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్వకుల్లా ఖాన్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావులపై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూఢత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, రవి యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప ఇమామ్, బాబు తదితరులు పాల్గొనడం జరిగింది

## క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం వారి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో రాణించాలని, గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణలే ఎక్కువ విలువైనవని తెలిపారు. తమ నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహబంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని జట్లుకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ టోర్నమెంటు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకులు,గద్దె గణేష్, కుమార్ యాదవ్, అరికెల సురేష్ ముదిరాజ్ మరియు బౌరంపేట బీఆర్ఎస్ యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి. తిరుపతి, రాజు, బాలరాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు



## వేసవికాలంలో మంచినీటి కొరత రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

### - వాటర్ వర్క్స్ డీజీఎమ్ త్రినాథ్ ని కలసి వినతి పత్రం అందించిన మందలపు సాయిబాబా చౌదరి



**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి సర్కిల్ వాటర్ వర్క్స్ డీజీఎమ్ త్రినాథ్ ని కెపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వసంత నగర్ పరిసర కాలనీలలోని అన్ని ఫేజ్ లకు నీటి సరఫరా సక్రమంగా అందించాలని వినతి పత్రాన్ని అందించారు. డీజీఎమ్ త్రినాథ్ కి ఈ నియోజకవర్గంలో పూర్తి అవగాహన ఉందని పూర్వం ఆయన చేసిన పనితీరుని ఆయనకు గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చేస్తున్న అభివృద్ధి ఫలాలను అట్టడుగు నా ఉన్న ప్రతి పేదవారికి అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. కాబట్టి ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా సవ్యంగా జరగాలని డీజీఎమ్ త్రినాథ్ ని ఆయన కోరారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై పలు కాలినీల నుండి మరియు వివిధ బస్తీలను నెలకొన్నటువంటి మౌలిక సమస్యలు ( అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి ) సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. పై సమస్యలపై మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రభుత్వ అధికారులతో తక్షణమే మాట్లాడు కొన్నింటిని త్వరితగతిన పరిష్కరించారు మరికొన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కాలినివాసులు మరియు బస్తి వాసులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వివిధ బస్తల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుకూలమైన చోట ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు వినతి



**మేడ్చల్, మార్చి 23 (ప్రజాజ్యోతి):** స్థానిక వార్డు ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా అనుకూలమైన ప్రదేశంలో సరిగ్గా ఎర్థింగ్ లేనటువంటి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని అత్వెల్లిలోని విద్యుత్ ఇంజనీర్ ను ఎల్లంపేట్ మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ వచ్చుపల్లి అర్చన శ్రీనివాస్ కోరారు. సోమవారం అత్వెల్లిలోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను అర్చన శ్రీనివాస్ కలిసి సురక్షితమైన ప్రదేశంలో సరిగ్గా ఎర్థింగ్ లేనటువంటి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతిని అందజేశారు. 24వ వార్డు పరిధిలోని నర్సరీ వద్దనున్నటువంటి ట్రాన్స్ఫార్మర్ కు ఎర్థింగ్ సరిగ్గా లేకపోవడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను అనుకూలమైన చోట ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ వినతిపత్రంలో కోరారు.

# వైద్య చికిత్సకు రూ.3.50 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి మార్చి 23.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ మరోసారి ముందుకు వచ్చారు. తిరుమలగిరి ఓల్డ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన కావలి డెక్రూజ్ సతీమణి లత గత ఏడాది నుంచి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే 9 నెలల క్రితం వారి వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రభుత్వ సహాయంగా ఎల్ఓసి మంజూరు చేయించి చికిత్స అందేలా చేశారు. తాజాగా లత గారికి మరొక ఆపరేషన్ అవసరమవడంతో, ఆమె భర్త డెక్రూజ్ ఎమ్మెల్యేను కలిసి ఆర్థిక సహాయం కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేయించి, రూ. 3 లక్షల 50 వేల విలువైన ఎల్ ఓ సి మంజూరు చేయించారు. సోమవారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఈ ఎల్ ఓ సి పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్, డెక్రూజ్ కి అందజేశారు. ఈ సందర్భంగా లత త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు

# చౌదర్‌పల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

## -గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్



**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** చౌదర్‌పల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యలను వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యలను పరిష్కరించారు. గ్రామంలోని చెరుకు చుక్కయ్య ఇంటి వద్ద ఉన్న బోరు మోటార్‌లో కొత్త మోటార్ దింపి మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామస్థులు సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టి. శేఖర్ గౌడ్,దుడ్డు మల్లమ్మ,తడిసిన చంద్రశేఖర్ రెడ్డి,కాలె మహేష్ గ్రామపంచాయతీ సెక్రటరీ మహేందర్,గ్రామ నాయకులు,యువకులు మహిళలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులున్నారు.

# పేదల సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యం



**మేడ్చల్, మార్చి 23 (ప్రజాజ్యోతి):** పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, కౌన్సిలర్ విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారానికి చెందిన ఎండి పర్వేజ్, అస్మా బేగం లు ఇందిరమ్మ ఇంటికి అర్హు లయ్యారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఇంటిని మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజ బొల్లారం పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధి పొందిన ఎండి పర్వేజ్, అస్మా బేగంలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదవాడి సొంతింటి కళను ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని ఇంటి నిర్మాణానికి అందజేస్తూ పేదల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడటం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పోచయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, కౌన్సిలర్లు పార్వతీ తారయ్య, శాంతి రాజు నాయక్, మండల అధ్యక్షుడు గోమారం రమణా రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వరదా రెడ్డి, సీనియర్ నాయకులు సద్ది ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసిన రాజన్న టీమ్






**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరడం జరిగింది. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం మరియు వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీల కు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందని ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీవాసులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అట్టి వ్యక్తుల చెర నుండి కమ్యూనిటీ హాల్ కి రక్షణ కల్పించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ కోరడం జరిగింది. కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు కె ఎల్ ఆర్ ట్రస్ట్ ఆపన్న "హస్తం'

- మాతృదేవోభవ అనాధాశ్రమానికి రూ.10లక్షల వితరణ
- జీవితాంతం పేదలకు సహాయం అందిస్తా: కిచ్చెన్న
- ఐరన్, మెటీరియల్ అందటంపై నిర్వాహకులు గిరి కృతజ్ఞతలు
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా జ్యోతి)** పేదలకు, అభాగ్యులకు, పేద విద్యార్థులకు నిరంతరం కె ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా సేవ చేసే భాగ్యం కలగటం తన అదృష్టమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, కె ఎల్ ఆర్ ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి డివిజన్ నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవో భవ అనాథాశ్రమానికి రూ. 10 లక్షల విలువ చేసే భవన నిర్మాణ ఇనుము సహా మెటీరియల్ అందజేశారు ట్రస్ట్ నిర్వాహకులు. అభాగ్యులు, నిరుపేదలు, మతిస్థిమితం లేని వారికి ఆశ్రమం కల్పిస్తున్న గట్టు గిరిని కేఎల్ఆర్ అభినందించారు. నూతన ఆశ్రమంలో జరుగుతున్న పనులను లక్ష్మారెడ్డి గతంలో పరిశీలించారు. తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 10లక్షల విలువైన మెటీరియల్ ను పంపటంతో అనాథాశ్రమ నిర్వాహకులు గట్టు గిరి సంతోషం వ్యక్తం చేశారు. సేవకుడే నాయకుడు కాంగ్రెస్ నేతలు సేవకుడే నాయకుడు అంటూ పదేపదే మాట చెప్పే కిచ్చెన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని నాదర్ గుల్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పేదల కోసం కె ఎల్ ఆర్ ట్రస్ట్ స్థాపించి ఎందరికో సేవ చేస్తున్నారని కొనియాడారు. ఓట్ల కోసం కాకుండా పేద విద్యార్థుల కోసం సైతం లీడ్ ఇండియా స్థాపించి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను, నైపుణ్య శిక్షణను నేటి తరానికి లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి అందిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం హస్తం పార్టీ నేతలు గుర్తు చేశారు.

# మీర్పేట్ చౌరస్తాలో భగత్ సింగ్ 95వ వర్ధంతి

- భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన
- బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి



**మహేశ్వరం, మార్చ్ 23, (ప్రజా జ్యోతి)** భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డిపూలమాలతో నివాళులర్పించి భగత్ సింగ్ దేశం కొరకు ఊరుకొయ్యాలను ముద్దాడి భారతదేశం నుంచి బ్రిటిష్ వారి తరిమికొట్టేందుకు వారు చేసిన సహాసాలు ఒకటి రెండు కావు నేటి యువత భగత్ సింగ్ లాగా దేశాన్ని కాపాడాలని ఆయన అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించి దేశం నాకు ఏమిచ్చింది అని కాదు ముఖ్యం నేను దేశానికి ఏమిస్తున్నానని చెప్పి ఊరు కొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్ గారి లాంటి గొప్ప వ్యక్తి ఈ దేశంలో పుట్టరు. పుట్టబోరని అలాంటి ఆదర్శమూర్తి దేశ భక్తుడు దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులని నిరూపించిన భగత్ సింగ్ గారి జీవిత చరిత్రను నేటి యువత చదవాలని వారిని ఆదర్శంగా తీసుకొని మనము ముందుకు పోవాలని బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ శాఖ కార్యదర్శి వీరస్వామి,సీనియర్ కామ్రేడ్ మొగులయ్య, రమేష్ రాజు లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్కిల్‌లో దోమల నివారణకు చెరువుల్లో గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలు చెరువుల్లో పెరుగుతున్న దోమల సమస్యపై స్థానిక ప్రజలు మరియు నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. పాపయ్య కుంట, తురక చెరువు, బాచుపల్లి పెద్ద చెరువు, మేడికుంట, పత్తికుంట వంటి చెరువుల్లో సమీప కాలనీల నుండి డ్రైనేజ్ నీరు చేరడం వల్ల పరిస్థితి మరింత విషమంగా మారింది. అదేవిధంగా చెరువులంతా గుర్రపు డెక్క (వాటర్ హైసింత్)తో కప్పుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు రాత్రిళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చెరువుల నీరు ప్రగతి నగర్‌లోని అంబేర్ చెరువులో కలవడం వల్ల ప్రగతి నగర్, నిజాంపేట్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో దోమల సమస్య మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి క్రింది అంశాలను కోరారు: చెరువుల్లోని గుర్రపు డెక్కను తక్షణమే తొలగించడంఐదు చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించడండ్రైనేజ్ నీరు చెరువుల్లోకి చేరకుండా డైవర్షన్ వ్యవస్థ ఏర్పాటుఎస్టిపి (స్ టీ పి )ల ఏర్పాటువాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి ద్వారా చెరువులను శుభ్రమైన నీటి వనరులుగా మార్చడందీనిపై స్పందించిన అధికారులు అంబేర్ చెరువు, తురక చెరువుల అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా దోమల నివారణ కోసం గుర్రపు డెక్క నియంత్రణకు రసాయన స్ప్రేలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఈ చర్యలు త్వరితగతిన అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మెదక్ పల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరు చేయబడిన రూ. 5లక్షల రూపాయలతో గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి తిరుమణి వెంకటయ్య గౌడ్ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్ సోమవారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్నీ విధుల్లో రాబోయే రోజుల్లో సీసీ రోడ్లు నిర్మించేలా కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు దర్వుల ఇందిరమ్మ, దర్వుల జంగమ్మ, దర్వుల యాదయ్య, అక్కలి బాలమణి, గ్రామ నాయకులు తిరుమణి విష్ణు గౌడ్, నరేందర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, శానమోని భూపాల్, బోయ నరేందర్, అక్కలి నరేష్, శానమోని మాధవులు, కుమ్మరి సంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే

**-ఎర్రజెండా పుట్టిందే పేదవాడి కోసం కాబట్టి మనం ఎర్రజెండాను కాపాడుకోవాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- మున్సిపల్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని హైదరాబాద్ లో ధర్నా**

**- పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**






**రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** ప్రజలకు కష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రంలో జి. హెచ్. ఏం. సి కార్పొరేషన్లతో పాటు మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, ఔట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనం కింద ప్రతినెల రూ. 26వేలు ఇవ్వడంతో పాటు పర్మినెంట్ కార్మికులకు నాలుగు డిఎలు చెల్లించి, పిఆర్సి వెంటనే ప్రకటించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద 'మున్సిపల్ కార్మికుల మహాధర్నా' నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. తాను ఈ ధర్నాకు ఎమ్మెల్యే గా రాలేదనీ, మీలో ఒక్కడిగా వచ్చాననీ అన్నారు. సుమారు 40 ఏళ్ల క్రితమే కొత్తగూడెంలో మున్సిపల్ కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. మున్సిపల్ పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ ఉద్యోగులు సమానంగా పని చేస్తారనీ, వారికి వేలల్లో జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వాలు, వీరికి మాత్రం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఆరోగ్యాలను, ప్రాణాలను పణంగా పెట్టి వారి కంటే ఎక్కువగా కష్టపడుతున్న కార్మికులకు కనీస వేతనం లేకపోవడం దారుణమన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్, సింగరేణి కార్మికులు, కూరగాయల విక్రేతలు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు ఓటు వేయడం వలనే తాను ఎమ్మెల్యే గా గెలిచానని చెప్పారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం మేయర్ పీఠాన్ని సిపిఐ కైవసం చేసుకుందని, ఆటో డ్రైవర్ మేయర్ చేశామని తెలిపారు. అది కమ్యూనిస్టు పార్టీకి కార్మికులకు, పేదవాడికి ఉన్న అనుబంధం అని చెప్పుకొచ్చారు. 'మాకు అధికారం, పదవులే కావాలనుకుంటే, కమ్యూనిస్టు పార్టీలో ఎందుకు ఉంటాం. వేరే పార్టీలకు వెళ్లరాదా? అందరూ పదవులే కొరుకుంటే పేదవాడి గురించి మాట్లాడేది ఎవరు? ఎర్రజెండా ఎప్పటికీ మారదు. ఎర్రజెండా పుట్టిందే పేదవాడి కోసం. కాబట్టి ఎర్రజెండాను మనం కాపాడుకోవాలి. 1920లో ఎఐటియుసి జెండా కార్మిక వర్గం కోసమే పుట్టింది. ఆ తర్వాత 1925లో కమ్యూనిస్టు పార్టీ పుట్టింది' అని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మీ సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. మీ వెంట ఎర్రజెండా ఎప్పటికీ ఉంటుందని, పోరాటాలు చేసి, హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్మికులకు పోరాటాల సమయంలో కమ్యూనిస్టుల మద్దతు కావాలి కానీ, ఎన్నికల సమయంలో మాత్రం ఇతర పార్టీలకు ఓటు వేస్తున్నారనీ, అదే ఓటు సిపిఐకి వేసి మనల్ని మనం గెలిపించుకుంటే, రాజకీయ అధికారం మనకే దక్కుతుందని, అప్పుడు మన సమస్యలు మనమే పరిష్కరించుకోవచ్చు అని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

**ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసుఫ్ మాట్లాడుతూ**

మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సఫాయి పనులు ఆపేసి, సమ్మెకి వెళ్తామని హెచ్చరించారు. అలాగే 60 సంవత్సరాలు దాటిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు మరణించిన కార్మికునికి దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ. 50వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలను రద్దు చేసి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్రన్, ప్రధాన కార్యదర్శి ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శులు, వనంపల్లి జైపాల్ రెడ్డి, కాంతారావు, హరినాథ్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఓమయ్య, విలాస్, దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, ధర్మరాజు, సారంగపాణి, బిక్షపతి, శ్రీనివాస్, ఆనంద్, చందు, వినయ్, చంద్రమోహన్, సురేష్, శ్రీకాంత్, రాయపూడి శ్రీను, కిషోర్, లడ్డు లాల్, జంగయ్య, సంజీవ, సంతోష, లక్ష్మి, అండాలు, కమల, ఎల్లమ్మ, మహేశ్వరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన జగద్గిరిగుట్ట రామ్ కి డంపింగ్ యార్డ్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ వినతి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కు కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఆకలి తీర్చడానికి సన్న బియ్యం పథకం అందిస్తున్నారు అదేవిధంగా జిహెచ్ఎంసి పరిధిలో కూలీ పని చేసే నిరుపేదలకు ఆకలి తీర్చుటకు ఐదు రూపాయలకే నాణ్యమైన కడుపునిండా భోజనంఅందించుటకు ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పడు చేస్తున్నారని రామ్ కి చెత్త డంపింగ్ యార్డ్ యాడుకు కార్మికులు ఉదయం 5 గంటలకు వచ్చి మధ్యాహ్నం మూడు నాలుగు గంటల వరకు నిరుపేద కార్మికులు ఆకలితో ఆల్మట్టిస్తున్నారని చెత్త డంపింగ్ వద్ద ఐదు రూపాయల భోజనం ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ వినతి పత్రం ఇచ్చారు స్పందించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఇది చాలా చక్కటి ప్రతిపాదనని దీనిని అక్షయపాత్ర వారికి పంపించి త్వరలోనే నిరుపేద కార్మికులకు క్యాంటీన్ ఏర్పాటు చేస్త హనీ హామీ ఇచ్చారు కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు ఐ ఎన్ టి యు సి కార్మిక నాయకుడు రవికుమార్ పాల్గొని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చారు

# డ్రైనేజీ లింక్ ప్రజలు ఇబ్బంది రంగంలోకి సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ

## దగ్గర ఉండి సమస్యను పరిష్కరించిన కల్వకోల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ



**మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో నాలుగోవ వార్డులో డ్రైనేజీ లింక్ అవ్వడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ దృష్టికి ప్రజలు తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ స్వయంగా తానే రంగంలోకి దిగి డ్రైనేజ్ లీక్ అవుతున్న దగ్గర స్వయంగా సర్పంచ్ సైతం కార్మికుడిలా పనిచేయడం ఆశ్చర్యానికి గురి చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వార్డ్ మెంబర్ తో కలిసి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించినట్టుగా తెలియజేశారు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ తెలియజేశారు.

# భగత్ సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం

**- మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి**

**- విప్లవ వీరుడు భగత్ సింగ్‌కు ఘన నివాళులు**



**చేవెళ్ల, మార్చి 23(ప్రజా జ్యోతి):** "దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం మున్సిపల్ పరిధిలో 17 వ వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కాలనీ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి చైర్మన్ సమత వెంకట్ రెడ్డి , కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో భగత్ సింగ్ చేసిన త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. యువతలో దేశభక్తి, ధైర్యసాహసాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఆయన జీవితం మార్గ దర్శకమని పేర్కొన్నారు. అన్యాయం, అసమానతలపై భగత్ సింగ్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని, యువత ఆయన బాటలో నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు సుశాంత్, మహేష్, ఫరూక్, మదన్, భోజి రెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం



**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** హామీలు అమలు చేయమంటే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని బిజేవైఎమ్ కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ఆధ్వర్యంలో జరగనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ నాయకులపై ముందస్తు అరెస్టులు చేయించడం ఇది వారి భయాన్ని బహిర్గతం చేస్తోందని తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని అరెస్టు అనంతరం బిజేవైఎమ్ అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో మోసపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును విస్మరించిందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మోసం ఎక్కువ కాలం నిలువదని, కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. సోమవారం ముందస్తుగా అరెస్టు అయినా వారిలో బిజేవైఎమ్ కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్‌తో పాటు బిజెపి ప్రధాన కార్యదర్శి హరికాంత్, బిజేవైఎమ్ మండల ఉపాధ్యక్షులు పుట్ట నాగరాజు, బిజేవైఎమ్ మండల ప్రధాన కార్యదర్శి ఈసరి బాలకృష్ణ, నూకం శివ ఆచారి మిత్రమండలి సభ్యులు తదితరులున్నారు.

# యువతకు భగత్ సింగ్ స్ఫూర్తిదాయకం

**- మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి**

**- బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు**



**చేవెళ్ల, మార్చి 23(ప్రజా జ్యోతి):** విప్లవ వీరుడు భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి భగత్ సింగ్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి, గణేశ్, జైసింహా రెడ్డి, హర్షిత్, రాకేష్, రాఘవేంద్ర చారి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలని అడిగితే ప్రభుత్వం హౌస్ అరెస్టులు చేయడం సిగ్గు చేటు

**-ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది**

**-బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో మైలార్దేవుపల్లిలో తోకల శ్రీనివాస్ రెడ్డి హౌస్ అరెస్ట్**



**రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** హామీలు అమలు చేయాలని అడిగితే ప్రభుత్వం హౌస్ అరెస్టులు చేయడం సిగ్గు చేటు బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అవినీతి అరాచక కమిషన్ల పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి బయదేరుతున్న క్రమంలో ఆయనను పోలీసుకు బలవంతంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో సమయం లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో 420 హామీలు వాగ్దానాలను ఉంచి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు న్యాయం జరిగే దాకా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్యమాలు ఉదృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరెస్టులతో భయపడేది లేదు ప్రజల కోసం ఎంత దూరమైన వెళ్తాం అన్నారు. ప్రజా సమస్యలు ఇచ్చిన హామీలు తీర్చలేక అసలు ప్రభుత్వం దగ్గర జవాబు లేక అరెస్టులు చేయడం చేతగానితనం అన్నారు. మాయ మాటలు చెప్పి సంవత్సరాలు గడిచిపోయింది దినిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల భాస్కర్, తలారి చిన్న, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొల్ల రామకృష్ణ, ఏన్ను శంకర్ రెడ్డి, హరినాథ్, పోప్పట్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు నెలల్లో ప్రతి రెవిన్యూ గ్రామం నుంచి ఇద్దరు లేదా ముగ్గురికి నేల ఆరోగ్యం పై శిక్షణ

**2 లక్షల 40 వేల మంది రైతులకు అవగాహన కి ప్రణాళికలు**

**30 వేల మంది నేల ఆరోగ్య స్వచ్ఛంద సేవకులకి శిక్షణ ఇవ్వాలని పిజెటిఎయు పాలకమండలి నిర్ణయం**

**99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా పిజెటిఎయు కీలక నిర్ణయం**

**పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారంతో వచ్చే రెండు నెలల్లో ప్రతి రెవిన్యూ గ్రామం నుంచి ఇద్దరు లేదా ముగ్గురికి నేల ఆరోగ్యం పై శిక్షణ కార్యక్రమాలు ఇవ్వనున్నట్లు పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తుత పాలకమండలి చివరి సమావేశం పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశం లో వచ్చే ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ ఆమోదం తో పాటు 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగం గా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య వెల్లడించారు. ఇందులో ముఖ్యం అయినది.. రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారం తో వచ్చే రెండు నెలల్లో ప్రతి రెవిన్యూ గ్రామం నుంచి ఇద్దరు లేదా ముగ్గురికి నేల ఆరోగ్యం పై శిక్షణ ఇవ్వనున్నట్లు జానయ్య తెలిపారు. నేల ఆరోగ్యం ప్రాముఖ్యత, నేల ఆరోగ్య పరీక్షలు, భూసార కార్డులు, నివేదిక ల రూపకల్పన పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. పిజెటిఎయు పరిధి లోని 31 రైతు విజ్ఞాన కేంద్రాలు, 15 పరిశోధనా సంస్థల్లో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ శిక్షణ పొందిన నేల ఆరోగ్య సంరక్షణ స్వచ్ఛంద సేవకులు తిరిగి ఆయా గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పిస్తారని జానయ్య పేర్కొన్నారు. తద్వారా రైతులు అవసరానికి మించి రసాయన ఎరువుల వాడకం తగ్గించే అవకాశం ఉంటుందని జానయ్య తెలిపారు. నేల ఆరోగ్యం సరిగా ఉన్నప్పుడే ఆరోగ్య కరమైన ఆహారోత్పత్తులు పండి తద్వారా మానవ ఆరోగ్యానికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు.



అంతే కాకుండా ఏ పంటలు వేస్తే రైతులకు మెరుగైన ఆదాయం వస్తుందో రైతులకు అ వ గా హ న కలుగుతుందని దీని వల్ల పంటల మార్పిడి కి ప్రోత్సాహం లభిస్తుందని జానయ్య వివరించారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని తిరిగి ఈ ఏడాది ఏప్రియల్ 27 వ తేదీ నుంచి మే 25 వ తేదీ వరకూ నిర్వహించడానికి పాలకమండలి ఆమోదం తెలిపిందని జానయ్య వెల్లడించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, విద్యార్థులు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన 200 బృందాలు రాష్ట్రం లోని వివిధ జిల్లాలలోని సుమారు 1600 గ్రామాలలో పర్యటించన ున్నట్లు జానయ్య ప్రకటిం చారు. ఈ బృందాల సభ్యులు సుమారు 2,40,000 మంది రైతులకు కీలక ఆరోగ్య కరమైన వ్యవసాయ అంశాల పై అవగాహన కల్పిస్తారని జానయ్య తెలిపారు. గత ఏడాది నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంతో ఆద రణ లభించందని, రైతు లకు ఎంతో ఉపయో గపడిందని జానయ్య వివరించారు. అందుకే ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసా గిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా 2,40,000 రైతులకు రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల కలిగే దుష్పలితాలు, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాల సాగు, పంటలమార్పిడి ప్రాముఖ్యత, రాష్ట్ర ప్రభుత్వం రైతులు, వ్యవసాయ సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి అవగాహన కల్పిస్తామని జానయ్య పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ రెండు వినూత్న కార్యక్రమాలకి సోమవారం వర్సిటీ పాలకమండలి ఆమోదం తెలిపిందని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

# మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాముడి యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**- మాధవి నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి**
**- నూతన అధ్యక్షుడు రాముడి యాదవ్**



**రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 123వ డివిజన్ హైదర్ షాకోర్ట్ పరిధిలోని మాధవి నగర్ కమ్యూనిటీ హాలులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా రాముడు యాదవ్ ని మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మళ్లీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో ఈ కొత్త కార్యవర్గం కీలక పాత్ర పోషించాలని పెద్దలు తెలిపారు. మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా రాముడు యాదవ్. ప్రధాన కార్యదర్శిగా బాలేశ్వర్ రెడ్డి. చీఫ్ అడ్వైజర్ గా రామానందయ్య హెడ్మాస్టర్. అడ్వైజర్ గా వెంకటేశ్వర రెడ్డి రిటైర్డ్ సిబిఐటి కాలేజ్. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కుమ్మరి యాదయ్య ఎక్స్ సర్వీస్ మెన్. కోశాధికారిగా శివారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా నారాయణ రాజు, నరసింహ. కార్యనిర్వాహక కార్యదర్శులుగా బండారి మహేష్, చరణ్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లుగా రాహుల్, చెన్నకేశవ, సత్యనారాయణ. నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాధవి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాముడు యాదవ్ మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాలనీ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మాధవి నగర్ సమగ్రఅభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మెరుగుదల కు ప్రాధాన్యత ఇస్తానని, త్రాగునీరు, డ్రైనేజీ రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రతి సమస్యను ప్రజలతో కలిసి చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మాధవి నగర్ ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మాధవి నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు, వారి నాయకత్వంలో మాధవి నగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు

**- నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలి**
**- ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి**



**చేవెళ్ల, మార్చి 23(ప్రజా జ్యోతి):** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమని, షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి మాట్లాడుతూ... వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు రక్షణ కల్పించడం ప్రభుత్వం, సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి జరిగి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యి 20 రోజులు గడిచినా నిందితులను రిమాండ్ చేయకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు. పోలీసుల జాప్యం వల్ల నిందితులు సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిజాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు ఇలాంటి దాడులకు గురవడం ఆందోళనకరమని తెలిపారు. జర్నలిస్టులపై బెదిరింపులు, నిర్బంధాలు, దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జర్నలిస్టు సంఘం ఐక్యంగా స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ నర్సని రమేష్, జర్నలిస్టులు నరేందర్, అమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చి కాలనీలో అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**- చర్యలకు ఆదేశించిన వాటర్ వర్క్స్ ఎండీ**
**- తక్షణమే పనులు చేపట్టాలని కోరిన పరమేశ్వర్ రెడ్డి**







**ఉప్పల్ మార్చ్ 23 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ లోని చర్చి కాలనీలో నిధులు మంజూరైనప్పటికి డ్రైనేజీ నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టలేదు. సోమవారం చర్చి కాలనీలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి స్థానిక సమస్యలపై తెలుసుకునేందుకు వచ్చారుడ్రైనేజీ నిర్మాణ పనులు ఇంకా చేపట్టలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి దృష్టికి ఇదే విషయంపై వివరించారు. పనులు చేపట్టని కాంట్రాక్టు సంస్థ పేరును బ్లాక్ లిస్టులో పెట్టాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు. తక్షణమే ఆ పని చేయనున్నట్టుగా ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. చర్చి కాలనీని సందర్శించనున్న అధికారుల బృందం చర్చి కాలనీని మంగళవారం వాటర్ వర్క్స్ అధికారుల బృందం సందర్శించనుంది. అధికారి పంకజ ఆధ్వర్యంలో చర్చి కాలనీలో వాటర్ వర్క్స్ అధికారుల బృందం సందర్శించనుంది. తక్షణమే డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టేందుకు కావాల్సిన చర్యలు చేపట్టనున్నారు కార్యక్రమంలో చర్చి కాలనీ అధ్యక్షులు జాన్ విల్సన్ పోలిశెట్టి సుధాకర్, రత్నరెడ్డి సతీష్, డేవిడ్, వినోద్ లుకాస్ లుది రెడ్డి భాస్కర్, సందీప్, వినయ్, కిరణ్, రాజు, రాయన్న ,మేరీ, సుమలత రెడ్డి, వినాశమ్మ , రోస్ మేరి, పుష్పాలమ్మ, లూకాస్, లక్ష్మ రెడ్డి, శామ్యూల్, బాలస్వామి, వినోద్, జై రాజ్, పాల్గొన్నారు

# శ్రీరాం నగర్ 2బిహెచ్‌కే సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

**- ప్రజావాణిలో కలెక్టర్‌కు లబ్ధిదారుల వినతి..**



**కాప్రా, మార్చి 23 (ప్రజాజ్యోతి)** కాప్రా సర్కిల్ పరిధిలోని శ్రీరాం నగర్ 2బిహెచ్‌కే కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాములు నాయక్, రవీందర్, గౌస్, షఫీ మాట్లాడుతూ కాలనీలోని వాణిజ్య సముదాయాలను వేలం వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వాటిని కిరాయికి ఇస్తే వచ్చే ఆదాయం ద్వారా మెయింటెనెన్స్ ఖర్చులను కొంతవరకు తగ్గించవచ్చని సూచించారు. కాలనీలో కనీస సౌకర్యాల లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. జీరో కరెంట్ బిల్లు అమలు చేయాలని, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని, 117 నంబర్ బస్సును శ్రీరాం నగర్ 2బిహెచ్‌కే వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. భవనాల స్లాబులు ఊడి పెచ్చులు రాలుతున్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. నీటి లీకేజీలను అరికట్టాలని తెలిపారు. అదేవిధంగా, లిఫ్ట్‌ల ఏఎంసీలను పొడిగించి పనిలో లేని లిఫ్ట్‌లను తక్షణమే మరమ్మతులు చేయాలని, కాలనీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు వీధి దీపాలకు కేబుల్స్ వేయాలని కోరారు. సెల్లార్‌లో నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల సమస్యలపై కలెక్టర్ మను చౌదరి వెంటనే స్పందించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2బిహెచ్‌కే లబ్ధిదారులు బాబురావు, కిషన్, సతీష్, సైదులు, యాదగిరి, రాజిరెడ్డి, ఇస్మాయిల్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర శాసన మండలి విప్ గా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నియామకం

**- కష్టపడే నాయకత్వానికి ఎల్లప్పుడు విజయం వరిస్తుంది**
**- తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి):** విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా సేవలో ఎదిగి, విద్యార్థుల ఆశయాలను సాకారం చేసే నాయకుడిగా నిలిచి ఎమ్మెల్సీ గా, నేడు తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ విప్ గా నియమితులైనా బల్మూర్ వెంకట్ కి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ మీ నాయకత్వానికి, అంకితభావానికి ఈ పదవి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఈ బాధ్యతల్లో మరింత విజయాలు సాధిస్తూ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. కష్టపడే నాయకత్వానికి ఎప్పుడూ విజయం తోడుంటుందని, వెంకట్ బాల్మూర్ విప్ పదవి అదే సాక్ష్యం అని అన్నారు. నిరంతర శ్రమ, అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధత, ఇవే వెంకట్ బాల్మూర్ ని ఈ స్థాయికి తీసుకువచ్చాయని, మీ కృషికి వచ్చిన ఈ గుర్తింపు, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలకు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి

**- గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆగాలి**
**పెండింగ్ సప్లిమెంటరీ బిల్లులు వెంటనే చెల్లించాలి -**
**ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):**ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురుకులాలు,వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు వరుసగా జరుగుతుండడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని పేర్కొన్నారు .గురుకులాల్లో యూనిఫాం, టైమ్‌టేబుల్ సక్రమంగా అమలయ్యేలా చూడాలని, విద్యాశాఖ మంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాలపై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అలాగే రాష్ట్రంలో మొత్తం రూ. 65 కోట్ల సప్లిమెంటరీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని,వాటిలో రూ. 20 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించినవేనని తెలిపారు. రెండున్నరేళ్లుగా ఈ బిల్లులు చెల్లించకపోవడం సమంజసం కాదని పేర్కొంటూ, వెంటనే వాటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా శెట్టిబలిజ కుల పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీగూడ పరిధిలోని సాయి ప్రశాంత్ నగర్ కాలనీలో శెట్టిబలిజ కుల పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బీసీ జాతీయ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పెచ్చెట్టి మురళి రామకృష్ణ రెడ్డి సహకారంతో సాయి ప్రశాంత్ నగర్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శెట్టిబలిజ కులస్తులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శెట్టిబలిజకుల పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రస్తుత ప్రభుత్వం దీనిపైన దృష్టి సారించి అధికారికంగా జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న తరానికి ఆయన చేసిన సేవలను తెలియజేస్తూ ఆయన చూపిన అడుగుజాడల్లో నడుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంత్ నగర్ శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుబాల మణిశ్వర రావు, ఉపాధ్యక్షుడు వాసంశెట్టి భాస్కర్‌రావు, కార్యదర్శి కట్టా నాగబాబు, కోశాధికారి కడలి సత్తిబాబు, జాయింట్ సెక్రెటరీ రాయుడు కరుణకిరణ్, సలహాదారులు గంజాయి వెంకటరమణ, దొమ్మేటి శ్రీను, చెలిబోయిన శ్రీనివాసరావు, గుతుల శివ ఇతర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్‌కు అభినందనలు

**- మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ నేత సున్నపు వసంతం**



**చేవెళ్ల, మార్చి 23(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విప్‌గా నియమితులైన శాసన మండలి సభ్యుడు అద్దంకి దయాకర్‌ను పీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సున్నపు వసంతం మాట్లాడుతూ.. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన దయాకర్‌కు ఈ బాధ్యతలు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అద్దంకి దయాకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి, నిర్మాణ రంగానికి కొత్త ఊపిరి

**- ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన గాదె శివ**

**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి) :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయి. 1. 375 గజాల వరకు జీ ౦6 అంతస్తులకుభవనాలకు అనుమతి ఇవ్వడం, 2. 500 గజాల నివాస స్థలంలో రోడ్డు వెడల్పును అనుసరించి 40 ట్ రోడ్డుకి జీ ౦8, 60 ట్ రోడ్డుకి జీ ౦9, 80 ట్ రోడ్డుకి జీ ౦10 వరకు అంతస్తులకు అనుమతులు కల్పించడం నిర్మాణ రంగానికి గొప్ప ప్రోత్సాహం. టీడీఆర్ వినియోగాన్ని సులభతరం చేసి, భూ యజమానులు, బిల్డర్లకు మరింత అవకాశాలు కల్పించింది. ఇది కేవలం బిల్డర్లకే కాదు---సాధారణ ప్రజలకు కూడా ఒక గొప్ప అవకాశం. గృహ కొనుగోలు దారులకు తక్కువ ధరల్లో ఇళ్లు అందే అవకాశం పెరుగుతుంది. స్క్వేర్ ఫీట్ ధరలు నియంత్రణలోకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. చిన్న, మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఒక ఆశాకిరణం. భూమి యజమానులకు కూడా ఈ నిర్ణయాలు పెద్ద ఊరటనిస్తున్నాయి. హైదరాబాద్ వంటి నగరాల్లో పెరుగుతున్న భూమి విలువలను దృష్టిలో ఉంచుకుని, తమ స్థలంలో అదనపు అంతస్తులు నిర్మించుకునే అవకాశం రావడం వారికి ఆర్థికంగా లాభదాయకం అవుతుంది. సెట్‌బ్యాక్‌లలో సడలింపులు ఇవ్వడం, టిడిఆర్ వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకువస్తాయి. రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇది బలంగా తోడ్పడుతుంది. ప్రభుత్వం అవసరమైనప్పుడు భూ యజమానులకు టిడిఆర్‌లను ఇవ్వడం, వాటిని బిల్డర్లు సులభంగా కొనుగోలు చేయడం ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయి. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడం వల్ల రిజిస్ట్రేషన్లు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. అదే సమయంలో ప్రజలకు తక్కువ ధరల్లో గృహాలు అందుబాటులోకి రావడం ఒక గొప్ప సామాజిక ప్రయోజనం. భవనాల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గతంలో ఉన్న క్లిష్ట విధానాలను సరళీకృతం చేసి, అనుమతుల కోసం పడే సమయాన్ని తగ్గించడం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం తీసుకొస్తున్నాయి. అలాగే, ఇప్పటికే ఉన్న భవనాలను ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసుకునే విధంగా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవడం ఎంతో ప్రాముఖ్యంగా మారింది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం, ప్రజల కోసం, అభివృద్ధి కోసం మీరు తీసుకుంటున్న నిర్ణయాలకు మా పూర్తి మద్దతు ఇస్తామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ తెలిపారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**
**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సోమవారం చేవెళ్లమున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మల్లారెడ్డి గూడలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, నియోజకవర్గంలో మరిన్ని గృహ నిర్మాణ కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. లబ్ధిదారుల కుటుంబం సంతోషంగా, సురక్షితంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు కురువ మంగమ్మ మల్లేష్, శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, తాళ్లపల్లి నర్సింలు, ముడిమ్యాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు,, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, పడాల ప్రభాకర్, వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ ఎంపిటిసి రవీందర్ యాదవ్, అమరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సాయి సుధీర్ కాలేజీలో టిఆర్ ఐఐ ఇంపాక్ట్ ఎస్ డి జి సెంటర్ ప్రారంభం..

**- విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలు..**



**కాప్రా, మార్చి 23 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ లోని సాయి సుధీర్ డిగ్రీ మరియు పీజీ కాలేజీలో రిస్క్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. టిఆర్ ఐఐ ఇంపాక్ట్ ఎస్ డిజి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఘనంగా ప్రారంభించారు. అకాడెమియా, ఇండస్ట్రీ మరియు ప్రభుత్వ మధ్య సమన్వయంతో విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు ఈ ఇంపాక్ట్ మోడల్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టి జి సి హెచ్ ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి హాజరై ప్రసంగించారు. తెలంగాణను రైజింగ్ తెలంగాణ 2047 గా, భారతదేశాన్ని “వికసిద్భారత్ 2047”గా తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సెంటర్లు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రత్యేక అతిథులుగా స్కూల్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్ డెవలప్మెంట్ (ూ ఎస్ ఈ డి) డైరెక్టర్ శ్రీ ఎస్. సుబ్బారావు, ఎన్ ఐ--ఎమ్మెస్ ఎంఇ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంట్రప్రెన్యూర్షిప్ అభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా సృష్టించ వచ్చని వారు తెలిపారు. రిస్క్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డా. నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం, ఇన్నోవేషన్, స్టార్టప్ అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎస్ డి జి 2030 లక్ష్యాలకు తోడ్పడాలని రిస్క్ హెల్త్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కాలేజీ చైర్మన్ డా. ఉషా రాణి, ప్రిన్సిపాల్ డా. పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దామగుండంలో నేవీ రాడార్ పనుల పరిశీలన...

## ఎమ్మెల్యే టీఆర్ఆర్ కు నౌకాదళ వైస్ అడ్మిరల్ సన్మానం

**పరిగి, మార్చి 23 (ప్రజాజ్యోతి):**పూడూరు మండలం దామగుండంలో నిర్మాణంలో ఉన్న నేవీ రాడార్ స్టేషన్ పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, భారత నౌకాదళ వైస్ అడ్మిరల్ సంజయ్ వత్సాయన్ కలిసి పరిశీలించారు.రాడార్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రాజెక్టు సాధనలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్ ను ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ వత్సాయన్ సన్మానించి మొమెంటో అందజేశారు. ఈ ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధితో పాటు దేశ భద్రతకు కూడా దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

నూతన పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



# ప్రపంచ నీటి పొదుపు దినోత్సవం సందర్భంగా సూరారం కాలనీలో విద్యార్థుల్లో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి )** ప్రపంచ నీటి పొదుపు దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం కాలనీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా కొలరవీంద ముదిరాజ్అట్టి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సామాజికవేత్త పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వర్షపు నీరే జీవనాధారం కాపాడుకుంట మన ధర్మం అని ఈరోజు ఎక్కడ చూసినా కాంక్రీట్ జంగల్ అయిందని నీళు భూమిలోకి పోయే పరిస్థితి లేదని కావున నీటిని పొదుపుగా వాడడం మన బాధ్యతని వర్షాపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపినప్పుడే వర్షము నీరు మనకు లభిస్తుందని లేనిచో 600 అడుగుల వేసిన 6 చుక్కల నీరు రాదని,రక్తం దొరుకుతుందేమో గాని మనకు నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుంది అని భయమేస్తుందని కావున ప్రతి విద్యార్థి నీటిని పొదుపుగా వాడే విధంగా మనం అవలంబించుకోవాలని ఈ సందర్భంగా తెలియపరచారు మనము ఒక కేజీ, బియ్యం రైసు పండించాలంటే 250 లీటర్లు నీళ్ల అవసరం, ఇంట్లో ఫంక్షన్ ఉన్నప్పుడు చిన్నపాటి గ్లాసులు వాడాలని పెద్ద గ్లాసులు వాడవద్దని బట్టలు ఉతికిన నీటిని మనం బాత్రూంలో వాడాలని ఈ యొక్క కార్యక్రమంలో హెడ్మాస్టర్ పుణ్యవతి మేడం మాట్లాడు తు, ప్రతి వద్యార్థి, భోజనం తరువాత, ఒకగ్లాస్ లో నీరు తీస్కొని, మొక్కలు యున్నచోట, చేతులు కడుకోవాలి అన్నారు,ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ నాగరాజు మహేష్ బాబు ఝాన్సీ మేడం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రిజర్వేషన్ దోపిడీపై భగ్గుమన్న దళిత సంఘులు

**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్‌కు అక్రమ మార్గంలో ఎస్సీ కుల దృవీకరణ పత్రం ఇచ్చిన ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ పక్షపాతంపై సోమవారం నిరసన ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దర్వుల రామచంద్రయ్య మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ పరిరంక్షణ సమితి అనే మత తత్వాన్ని మోసే సంఘం దాసరి కుల నాయకులతో కలిసి అబద్ధపు ప్రచారాలకు తెరలేపుతు విషం కక్కిన విషయంపైన స్పష్టతకోసం జంగారెడ్డి పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద దళితులు,గ్రామస్థులు,ఎమ్మార్పీఎస్ నాయకులతో ఆందోళన వ్యక్తం చేపట్టినట్లు వారు తెలిపారు. ఎస్సీల రిజర్వేషన్ లను పరిరక్షిస్తామని ఎస్సీల రిజర్వేషన్లు తప్పుడు మార్గంలో దాసరి బిసి-ఎ లు దోపిడి చేస్తుంటే వారి పక్షాన చేరి వత్తాసు పలకడం హేయమైన చర్యలని ఎమ్మార్పీఎస్ నాయకులు ద్వజమెత్తారు. ఎస్సీ రిజర్వేషన్‌లకు విఘాతం కలిగిస్తూ ప్రగల్భాలు పలకడం సిగ్గుసెటని వారు అన్నారు. జంగారెడ్డిపల్లి గ్రామంలో దాసరి బిసి-ఎ కులానికి చెందిన కొంతమంది అక్రమ మార్గంలో ఎస్సీ గ్రూప్-3 హోలియా దాసరి కుల దృవీకరణ పత్రం తీసుకోవడం పైన గ్రామస్థులు దళిత సంఘాలు ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. గత సంవత్సరం 14డిసెంబర్ 2025 నాడు జరిగిన స్థానిక సమస్థల ఎన్నికలల్లో జంగారెడ్డి పల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వ్ రావడంతో పసుల మల్లేష్‌మరియు ఇంకొంత మంది దాసరి బిసి-ఎ కులానికి చెందిన వారు హోలియా దాసరి ఎస్సీ కుల దృవీకరణ పత్రంతో పోటీ చేయడం జరిగింది. సర్పంచ్ పసుల మల్లేష్ గతంలో బిసిగా కొనసాగుతూ వారి కుటుంబ సభ్యులు వారి తాతలు ముత్తాతలు వాలు కులవృత్తుల ఆధారంగా కొన్ని ఆధారాలతో చట్టాని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.



గ్రామంలో పర్యటనలో భాగంగా సర్పంచ్ మల్లేష్ బిసి కులానికి చెందిన వ్యక్తిఅని ప్రజలు చెబుతున్నారని వారు ఆరోపించారు. దళితులు గుడి గోపురాలకు దూరంగా ఉన్నారనిదాసరి కులస్థులు అలాంటి అవమానాలు ఏ రోజు కూడా ఎదురుకోలేదని వారు వాపోయారు. గ్రామంలో దళితులకు దాసరిలకు ఎటువంటి సామాజిక పొంతన లేదని ఎటువంటి సంస్కృతిక పొత్తు లేదని తెలియజేయడం జరిగింది. హోలియా దాసరిలో దాసరి అనే పదాన్ని అడ్డం పెట్టుకుని ఎస్సీ రిజర్వేషన్ ల ను కొల్లగొట్టడం ఎస్సీలకు అన్యాయం చేసినట్లేనని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. అక్రమ మార్గంలో ప్రభుత్వానీ మోసగించి ధృవీకరణ పత్రాని సృష్టించిన గ్రామంలో సాంఘిక వెత్యాసాలు సామాజిక హోదాలు నిజాని దాయలేవు అన్నారు. కావున ఎస్సీ ధృవీకరణ పత్రాన్ని జారీచేసిన అధికారులు తక్షణమే విచారణ చేసి నిజనిర్ధారణ కమిటీ వేసి నిజానిజాలు తెలుసుకుని వారి తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దర్వుల రాంచాద్రయ్య,కొప్పు యాదయ్య,ఎమ్. సంజీవ,మీసాల బాలస్వామి,దర్వుల గోపాల్,మీసాల రాములు,మీసాల మహేష్,శివ,ప్రదీప్,పరమేష్,కృష్ణ,బక్కయ్య,మైసయ్య,గిరి,కృష్ణయ్య,చెన్నయ్య తదితరులున్నారు.

# విప్లవ నిప్పుకణం "భగత్ సింగ్"

## - జయంతి--వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి

## - ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్

**చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):** విప్లవ వీరుడు భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ఆయన జయంతి--వర్ధంతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులోనే ఉరితాడు ఎక్కి ప్రాణత్యాగం చేసిన మహావీరుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజగురులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిన తర్వాత యువత పెద్ద ఎత్తున స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. దేశంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం వారు ప్రాణాలు అర్పించారని, అయితే ప్రస్తుతం సమాజంలో అసమానతలు పెరిగి పేదలు మరింత కష్టాల్లోకి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని, విద్య--వైద్యం వ్యాపారంగా మారాయని విమర్శించారు. భగత్ సింగ్ కలలుగన్న సంపూర్ణ స్వరాజ్యం ఇది కాదని, పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, నాయకులు ఇర్ఫాన్, చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు రిశ్వంత్, చరణ్ గౌడ్, విష్ణు కుమార్, నితీష్, నిఖిల్, అక్షయ్, నవీన్, లోకేష్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గురుమందిర వార్షికోత్సవాలు

## - గొల్లగూడలో భక్తిశ్రద్ధలతో పూజలు

## - వేదాంత మహాసభలో ఆధ్యాత్మిక సందేశాలు





**చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని గొల్లగూడ గ్రామంలో శ్రీ సాందీప అచల ఋషి పరిపూర్ణ గురు మందిరం 52వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, స్వామివారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో సాగాయి. అనంతరం నిర్వహించిన వైజ్ఞానిక వేదాంత మహాసభలో శ్రీ మదచల గురు పీఠ రాజయోగ శ్రమ సేవా సమాఖ్య తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉపాధ్యక్షులు మద్దుల వెంకటరెడ్డి, పరమానంద పైడిపల్లి జంగమయ్య, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు మఠం రామచంద్ర, సాహితీవేత్త భాస్కరయోగి తదితరులు పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ.. గురువుల మార్గదర్శకత్వంలో సత్సంగాలు, ఆధ్యాత్మిక సాధన ద్వారా జీవితం సార్థకమవుతుందని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో మానవ విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో వేదాంత జ్ఞానం అవసరమని పేర్కొన్నారు. గురుపీఠం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజంలో సద్భావన పెంపొందించడంలో కీలకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా గురు మందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం, నిర్వాహకులు శంకర్ గురు ప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచి చెవుల నిర్మల నరసింహులు, ఉప సర్పంచ్ రాజేందర్‌తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# చెల్లింపుకు ముందు మొత్తం మొత్తాన్ని నిర్ధారించుకోవడానికి పేటీఎం అంతర్నిర్మిత కాలిక్యులేటర్‌ను ప్రవేశపెట్టింది

లావాదేవీని పూర్తి చేయడానికి ముందే, పేటీఎం చెల్లింపు స్క్రీన్‌లోనే నేరుగా మొత్తం బిల్లు మొత్తాన్ని తక్షణమే లెక్కించే వీలు కల్పిస్తుందిరోజువారీ చెల్లింపులు చేసేటప్పుడు పేటీఎం యాప్ మరియు ప్రత్యేక కాలిక్యులేటర్ మధ్య మారాల్సిన అవసరాన్ని తొలగిస్తుందికిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, ఫార్మసీలు మరియు స్థానిక దుకాణాలలో కొనుగోళ్ల సమయంలో అక్కడికక్కడే బిల్లు లెక్కలను సులభతరం చేస్తుందిమీావీజులు మరియు ఎంటర్‌ప్రైజెస్‌కు సేవలందిస్తున్న భారతదేశపు ఫుల్ స్టాక్ మర్చంట్ పేమెంట్స్ లీడర్, ప్రముఖ ఆర్థిక సేవల పంపిణీ సంస్థ, మరియు మొబైల్ చెల్లింపులు,ు= కోడ్‌లు, మరియు సౌండ్‌బాక్స్‌కు మార్గదర్శి అయిన పేటీఎం (వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), తన చెల్లింపు స్క్రీన్‌లోనే ఒక అంతర్నిర్మిత కాలిక్యులేటర్‌ను ప్రవేశపెట్టింది. ఇది చెల్లింపు చేయడానికి ముందు మొత్తం మొత్తాన్ని తక్షణమే లెక్కించడానికి అనుమతిస్తుంది. ఈ కాలిక్యులేటర్ నేరుగా పేటీఎం చెల్లింపు ప్రక్రియలోనే పనిచేస్తుంది, దీనివల్ల ప్రత్యేక కాలిక్యులేటర్ యాప్‌కు మారడం లేదా మానసిక గణనలపై ఆధారపడటం వంటి అవసరం ఉండదు. మొత్తం మొత్తం అంకెలు మరియు పదాలలో రెండింటిలోనూ ప్రదర్శించబడుతుంది, ఇది స్పష్టతను మెరుగుపరచడంలో మరియు చెల్లింపు పొరపాట్ల అవకాశాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ అదనపు సదుపాయం, కిరాణా కొనుగోళ్లు, కూరగాయల మార్కెట్లు, ఫార్మసీలు, బిల్లుల విభజన మరియు స్థానిక వ్యాపారులకు చెల్లింపులు వంటి రోజువారీ రిటైల్ చెల్లింపుల కోసం రూపొందించబడింది. ఈ చెల్లింపులలో ధరలు తరచుగా మాటల ద్వారా తెలియజేయబడతాయి మరియు మొత్తాలను అక్కడికక్కడే లెక్కించాల్సి ఉంటుంది. పేటీఎం ప్రతినిధి మాట్లాడుతూ, "రోజువారీ చెల్లింపుల అవసరాలకు ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందించడమే మా విధానం. చెల్లించే ముందు మొత్తాలను కూడటం అనే ప్రక్రియను సులభతరం చేయడానికి, అలాగే మెరుగైన కచ్చితత్వం కోసం మొత్తాన్ని అంకెల్లో మరియు పదాల్లో ప్రదర్శించడానికి మేము ఈ అంతర్నిర్మిత కాలిక్యులేటర్‌ను పేమెంట్ స్క్రీన్‌లోనే ప్రవేశపెట్టాము" అని అన్నారు. పేమెంట్ స్క్రీన్‌లోనే వేగవంతమైన గణనలను సాధ్యం చేయడం ద్వారా, రోజువారీ లావాదేవీల సమయంలో మొబైల్ చెల్లింపులను మరింత వేగవంతంగా, సరళంగా మరియు కచ్చితంగా చేయాలని పేటీఎం లక్ష్యంగా పెట్టుకుంది.

## మార్చి 28న ఘనంగా వారాహి సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం



**సోమాజిగూడ,మార్చి23(ప్రజాజ్యోతి)** : వారాహి సిల్వర్ జ్యువెలరీ ప్రీ-లాంచ్ కార్యక్రమాన్ని ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వారాహి సిల్వర్ జ్యువెలరీ ఫ్లాగ్‌షిప్ నూతన స్టోర్ ను మార్చి 28న వారాహి సిల్క్స్ ను ఘనంగా ప్రారంబించనున్నామని పేర్కొన్నారు. వారాహి సిల్వర్ జువెలరీ అధినేత మణిదీప్ మాట్లాడుతూ... ఈనెల 28న తమ వారాహి సిల్క్ బ్రాంచ్ మొదటి అంతస్తులో వారాహి సిల్వర్ జ్యువెలరీని ఘనంగా ప్రారంభిస్తున్నామన్నారు. సినీనటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ... బంగారం, వెండి ఆడపిల్లల నుంచి వేర్వేరుగా చూడలేమని, బంగారం అంటే అమ్మాయి, అమ్మాయి అంటే బంగారంలాగా అనుబంధం ఉంటుందన్నారు. వారాహి సిల్క్స్ వారు ఇంతకు ముందు ఆల్రెడీ నమ్మకాన్ని పొందారు.. ఇప్పుడు వారాహి సిల్వర్ జ్యువెలరీలో అడుగు పెడుతూ వాళ్ల నమ్మ కాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ జ్యువలరీ మార్కెట్లోకి రావడం అభినందనీయమన్నారు. కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లు... రూ. 1,50,000 కొనుగో లుపై: రూ. 50,000 వోచర్, గోల్డ్ అండ్ సిల్వర్ కాయిన్, రూ. 1,00,000 కొనుగోలు పై రూ. 30,000 గిఫ్ట్ వోచర్, సిల్వర్ కాయిన్, రూ. 50,000 కొనుగోలుపై రూ. 15,000 గిఫ్ట్ వోచర్, సిల్వర్ కాయిన్ ఉచితం. ఆఫర్ ఏప్రిల్ 12 వరకు వర్తిస్తుందన్నారు. మెగా లక్కీడ్రా ద్వారా కారు మరియు ఫ్రిజ్ గెలుచుకునే అవకాశం ఉంది ఈ లక్కీ డ్రా ఏప్రిల్ 30వ నిర్వహించబడుతుందన్నారు.

## అక్రమ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - బిజెపి జిల్లా నాయకులు నీలం రమేష్



**యాచారం, మార్చి 23 (ప్రజాజ్యోతి):** శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను పోలీసులచే అరెస్టు చేయించడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా నాయకులు నీలం రమేష్అన్నారు. బిజెపి పిలుపుమేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న తాడిపర్తి బిజెపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారు మాట్లాడుతూ రేవంత్ సర్కార్‌కి బిజెపి పార్టీ కార్యకర్తలంటే భయం పుట్టుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని అన్నారు. అన్ని హామీల అమలుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్బంధాలచే ప్రజా పోరాటాలను నిలువరించలేవని చెప్పారు. పోలీసుల అక్రమ అరెస్టులను. మరోమారు తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. అరెస్టులకు భయపడే వ్యక్తులను కాదని చెప్పారు. నాయకులు నీలం రమేశ్ ఇతరులున్నారు.

## బండ రావిరాల గ్రామ మహిళా శక్తికి అభివృద్ధికి నిదర్శనం



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 23 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ఎమ్మెన్నార్ ఈజీఎస్ నిధుల క్రింద బండ రావిరాల గ్రామపంచాయతీకి మంజూరు చేసిన పది లక్షల రూపాయలతో మహిళా సంఘాల భవనం నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో యు.శ్రీవాణి ముగ్గు పోయించి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సిసి సరస్వతి, వివో అధ్యక్షురాలు బంగారి సుమలత,కార్యదర్శి బంగరి లత, వివో ఏ లు నోముల వరమ్మ,గోద మాదవి,అధ్యక్షురాలు స్వప్న,కార్యదర్శి కే . లావణ్య,కోశాధికారి లావణ్య, కంది కంటి వరలక్ష్మి,గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ శ్రీ కందికంటి విజయ్ కుమార్,ఉప సర్పంచ్ దూస శంకర్,వార్డ్ సభ్యులు శ్రీ కన్నె భరత్,శ్రీ ఏర్పుల హరికృష్ణ,కందికంటి అనూష ప్రవీణ్,గుండ్ల భవాని శివ,శ్రీ కందికంటి నర్సింగ్ రావు,గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీ విజయ్ భాస్కర్,కారోబార్ ఏర్పుల శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ దోపిడీపై భగ్గుమన్న దళిత సంఘాలు

**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్‌కు అక్రమ మార్గంలో ఎస్సీ కుల దృవీకరణ పత్రం ఇచ్చిన ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ పక్షపాతంపై సోమవారం నిరసన ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దర్వ్వల రామచంద్రయ్య మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ పరిరంక్షణ సమితి అనే మత తత్వాన్ని మోసే సంఘం దాసరి కుల నాయకులతో కలిసి అబద్దపు ప్రచారాలకు తెరలేపుతు విషం కక్కిన విషయంపైన స్పష్టతకోసం జంగారెడ్డి పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద దళితులు,గ్రామస్థులు,ఎమ్మార్పీఎస్ నాయకులతో ఆందోళన వ్యక్తం చేపట్టినట్లు వారు తెలిపారు. ఎస్సీల రిజర్వేషన్ లను పరిరక్షిస్తామని ఎస్సీల రిజర్వేషన్లు తప్పుడు మార్గంలో దాసరి బిసి-ఎ లు దోపిడి చేస్తుంటే వారి పక్షాన చేరి వత్తాసు పలకడం హేయమైన చర్యలని ఎమ్మార్పీఎస్ నాయకులు ధ్వజమెత్తారు. ఎస్సీ రిజర్వేషన్‌లకు విఘాతం కలిగిస్తూ ప్రగల్బాలు పలకడం సిగ్గుసెటని వారు అన్నారు. జంగారెడ్డిపల్లి గ్రామంలో దాసరి బిసి-ఎ కులానికి చెందిన కొంతమంది అక్రమ మార్గంలో ఎస్సీ గ్రూప్-3 హోలియా దాసరి కుల దృవీకరణ పత్రం తీసుకోవడం పైన గ్రామస్థులు దళిత సంఘాలు ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. గత సంవత్సరం 14డిసెంబర్ 2025 నాడు జరిగిన స్థానిక సమస్థల ఎన్నికలల్లో జంగారెడ్డి పల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వ్ రావడంతో పసుల మల్లేష్‌మరియు ఇంకొంత మంది దాసరి బిసి-ఎ కులానికి చెందిన వారు హోలియా దాసరి ఎస్సీ కుల దృవీకరణ పత్రంతో పోటీ చేయడం జరిగింది. సర్పంచ్ పసుల మల్లేష్ గతంలో బిసిగా కొనసాగుతూ వారి కుటుంబ సభ్యులు వారి తాతలు ముత్తాతలు వాలు కులవృత్తుల ఆధారంగా కొన్ని ఆధారాలతో చట్టాని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.




గ్రామంలో పర్యటనలో భాగంగా సర్పంచ్ మల్లేష్ బిసి కులానికి చెందిన వ్యక్తిఅని ప్రజలు చెబుతున్నారని వారు ఆరోపించారు. దళితులు గుడి గోపురాలకు దూరంగా ఉన్నారనిదాసరి కులస్థులు అలాంటి అవమానాలు ఏ రోజు కూడా ఎదురుకోలేదని వారు వాపోయారు. గ్రామంలో దళితులకు దాసరిలకు ఎటువంటి సామాజిక పొంతన లేదని ఎటువంటి సంస్కృతిక పొత్తు లేదని తెలియజేయడం జరిగింది. హోలియా దాసరిలో దాసరి అనే పదాన్ని అడ్డం పెట్టుకుని ఎస్సీ రిజర్వేషన్ ల ను కొల్లగొట్టడం ఎస్సీలకు అన్యాయం చేసినట్లేనని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. అక్రమ మార్గంలో ప్రభుత్వానీ మోసగించి ధృవీకరణ పత్రాని సృష్టించిన గ్రామంలో సాంఘిక వెత్యాసాలు సామాజిక హోదాలు నిజాని దాయలేవు అన్నారు. కావున ఎస్సీ ధృవీకరణ పత్రాన్ని జారీచేసిన అధికారులు తక్షణమే విచారణ చేసి నిజనిర్ధారణ కమిటీ వేసి నిజానిజాలు తెలుసుకుని వారి తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దర్వ్వల రాంచాద్రయ్య,కొప్పు యాదయ్య,ఎమ్. సంజీవ,మీసాల బాలస్వామి,దర్వ్వల గోపాల్,మీసాల రాములు,మీసాల మహేష్,శివ,ప్రదీప్,ఎ ˇ రమేష్,కృష్ణ,బక్కయ్య, మైసయ్య,గిరి,కృష్ణయ్య,చెన్నయ్య తదితరులున్నారు.

# నేటి యువతకు భగత్ సింగ్ ఆదర్శప్రాయుడు

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 23 (ప్రజాజ్యోతి)** మూడు సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల వయసులో తెల్లదొరలను గడగడలాడించిన విప్లవ యోధుడు, 23 సంవత్సరాల వయసులో భరతమాత దాస్య శృంగాలను విడిపించేందుకు ఊరుకోయ్యను ముద్దాడి ప్రతి భారతీయుడు లో విప్లవాగ్నిని రగిలించిన విప్లవ వీరుడు, తెల్ల దొరల పాలిట వీరోదాత్తుడు, తెల్ల దొరల గుండెల్లో నిదురించి, నిదురించిన ఆ పౌరుషాన్ని రగిలించిన వీరుడు యువకిశోరం షాహిద్ సర్దార్ భగత్ సింగ్ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో భూ పోరాట గడ్డపై వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ మూడు సంవత్సరాల ప్రాయంలో ఒక తుపాకిని భూమిలో నాటి తన తండ్రితో నాన్న ఈ తుపాకీని భూమిలో నాటితే తుపాకీ మొక్కలు పెరిగి చాలా తుపాకులు వస్తాయని ఆ తుపాకులతో తెల్లదొరలందరినీ కాల్చివేద్దామని తన తండ్రితో అన్న ఆ పసి బాలుడి మాటలు భగత్ సింగ్ లోని విప్లవాగ్నిని నాడే రగిలించిందన్నారు. తెల్లదొరలను భారతదేశం నుండి తరిమికొట్టి భరతమాత దాస్యశృంగాలను తెంపేందుకు భగత్ సింగ్ రాజ్ గురు,సుఖదేవ్ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎన్నో పోరాటాలు చేసి తెల్ల దొరల కంటిపై కునుకు లేకుండా చేశారన్నారు. తనకు ఉరిశిక్ష వేసిన రోజు కూడా దయచేసి తనను ఉరి తీయవద్దని తుపాకితో కాల్చి చంపాలని న్యాయమూర్తిని కోరడం జరిగిందన్నారు. ఎందుకని న్యాయమూర్తి ప్రశ్నించగా తనను ఉరితీస్తే గాలిలో నిలిచి ఉంటానని, తుపాకీతో కాల్చివేస్తే భరతమాత గుండెలపై తలవాల్చి తన తుది రక్తపు బొట్టును సైతం ఆమెకి అంకితం చేస్తానంటూ ఆయన చెప్పిన మాటలు న్యాయమూర్తిని సైతం కన్నీరు పెట్టించాయన్నారు. అనంతరం ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం పోరాడే అమరుడయ్యారన్నారు. నేటి యువత భగత్ సింగ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హర్సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్

### - నర్కుడలో ఘనంగా శ్రీ అభరాంజనేయ స్వామి నాలుగో వార్షికోత్సవం

### - శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్





**రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలోని అమ్మపల్లి శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయం ముందు నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండి శ్రీ అభయాంజనేయ స్వామికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విగ్రహ దాత బుక్క వేణుగోపాల్ తన కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మపల్లి దేవాలయం శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయం ముందు గత నాలుగు సంవత్సరాల క్రితం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ విగ్రహం నిర్మించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవాలు ప్రతి ఏడు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా స్వామివారి దీవెనలు ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్థానికులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో కాగడాల జ్వాలలు

**- బాలానగర్‌లో మారుమోగిన విప్లవ నినాదాలు**
**- ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటీయు నాయకులు రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య**

**బాలానగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** దేశభక్తి జ్వాలలను రగిలించే అరుదైన దృశ్యానికి బాలానగర్ వేదికైంది. అమర వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం బాలానగర్ డివిజన్‌లో డి.వై.ఎఫ్.ఐ, ఐద్వా, సిఐటీయు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. రాజుకాలనీ గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, స్థానిక ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరితంగా సాగింది. చేతుల్లో కాగడాలు పట్టుకుని ముందుకు కదిలిన కార్యకర్తలు "ఇంక్విలాబ్ జిందాబాద్", "భగత్ సింగ్ అమర్ రహే" అంటూ నినాదాలు చేస్తూ ప్రాంతాన్ని మారుమోగించారు. కాగడాల కాంతులతో వీధులు ప్రకాశిస్తూ, దేశభక్తి వాతావరణాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటీయు నాయకులు రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య మాట్లాడుతూ "భగత్ సింగ్ చేసిన త్యాగం యావత్ భారతదేశానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. "యువతలో చైతన్యం రగిలించడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం" అని తెలిపారు. వారు ఇంకా మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మికులపై జరుగుతున్న అన్యాయాలపై పోరాటం అవసరమని స్పష్టం చేశారు. భగత్ సింగ్ కలలు కనిన సమానత్వ సమాజం ఇంకా పూర్తిగా సాకారం కాలేదని,



యువత, కార్మికులు, మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేస్తూ భగత్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కాగడాల ర్యాలీని చూసేందుకు స్థానిక ప్రజలు కూడా భారీగా చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణిదీప్, ఐద్వా నాయకురాళ్లు విజయ, భాగ్యలక్ష్మి, ఉమారాణి, సిఐటీయు నాయకులు శంకర్, ధర్మారావు, రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. భగత్ సింగ్ ఆలోచనలు కేవలం చరిత్ర పుటల్లోనే కాదు... నేటి సమాజంలో కూడా మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. యువత ఒక్కటైతే మార్పు సాధ్యం... ఇదే ర్యాలీ సందేశం!

# భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన ఏఐవైఎఫ్ సభ్యులు

**- ముఖ్య అతిథులుగా కె.చందుయాదవ్, టి.రామకృష్ణ**



**శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):** అమర వీరుడు,దేశభక్తి ప్రతీక షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ అజరామరమైన త్యాగాలు, దేశసేవను స్మరించుకుంటూ ఆయన చూపిన పోరాట మార్గం యువతకు ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ వంటి మహానుభావుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోరాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమితి సభ్యులు టి.రామ కృష్ణ,సిపిఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కె.చంద్రు యాదవ్, డిహెచ్‌పిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె. వెంకట స్వామి పాల్గొన్నారు. అలాగే కె. ఖాసిం,ఏఐవైఎఫ్ శేరిలింగంపల్లి అధ్యక్షులు జె. శ్రీనివాస్,ఎస్. కొండల్,ఎస్. కుమార్ పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ శేరిలింగంపల్లి కార్యదర్శి కంటే శివ కుమార్, ఎం. అశోక్, జే. తిరుపతి, టీ. మల్లేష్ తదితరులు కూడా హాజరయ్యారు. ఇతర ప్రజాసంఘాల నాయకులు, ముఖ్యంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొని ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ వీర మరణం మనందరికీ స్ఫూర్తి అని, ఆయన ఆలోచనలు సమాజంలో ఇంకా జ్వలించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఏఐవైఎఫ్ తరపున నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడుగా కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్‌లు సోమవారం మండలంలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా కటికెల శేఖర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షులుగా మాకం వీరేశలింగం,ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి మహేష్,ఉపాధ్యక్షులుగా కొర్ర శిరీష కృష్ణ నాయక్,జినుకుంట్ల చంద్రశేఖర్,కడారి రామకృష్ణ యాదవ్,సర్పంచ్‌ల సంఘం కార్యదర్శిగా రమేష్,కోశాధికారిగా గుల్ల సుధాకర్,కార్యవర్గ సభ్యులుగా పసుల మల్లేష్,రమేష్,కేతావత్ కళ్యాణ్,బజారి పుష్పలత అంజిరెడ్డిలను తలకొండపల్లి మండల సర్పంచ్‌లందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమీటీని సర్పంచ్‌లు శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్‌ల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని గ్రామాల అభివృద్ధికి పాటు పడతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,వానరాసి రాములమ్మ,సొల్లు రంగమ్మ,భైరపాక జంగమ్మ బాలస్వామి,కానుగుల అనిత మల్లేష్, మూడవత్ దోలి దేవుల నాయక్,పాత్లావత్ ధర్మ,పాత్లావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముందస్తు అరెస్ట్



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 23 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు నేతృత్వంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం తెల్లవారుజామున హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి నేతలను ముందస్తుగా అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రశ్నించకుండా అడ్డుకోవడం అన్యాయమని, బిజెపి నేతలను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రభుత్వం భయపడుతున్నదానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇటువంటి నిర్బంధాలు తమ పోరాటాన్ని ఆపలేవని, ప్రజల హక్కుల కోసం అభివృద్ధి కోసం బిజెపి పోరాటం మరింత ఉత్సాహంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు భరత్ కార్యకర్తలను అరెస్ట్ చేయడం జరిగింది.

# రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చెప్పే మాటలు ఉత్తుత్త గ్యాస్ మాటలు

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఆడుతున్న దొంగ నాటకాలకు వ్యతిరేకంగా సోమవారం నాడు ఎల్.బి.నగర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు కేంద్ర ప్రభుత్వం "గ్యాస్ సప్లై ఎక్కడా ఆగలేదు, అన్నీ సక్రమంగా జరుగుతున్నాయి" అని పేర్కొంటుండగా, రాష్ట్ర ప్రభుత్వం "కేంద్రం నుంచి సరైన సరఫరా లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయి" అని చెబుతోంది. ఈ రెండు ప్రభుత్వాల పరస్పర ఆరోపణల మధ్యలో సామాన్య ప్రజలు, రోజువారీ జీవనంపై ఆధారపడే ఆటో డ్రైవర్లు, టిఫిన్ సెంటర్ యజమానులు, ఓల్డ్ ఏజ్ హోమ్స్ వంటి అనేక వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గ్యాస్ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి, ఇది నిజమైతే పూర్తిగా అన్యాయమని అన్నారు ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చడానికి కాంగ్రెస్ నాయకులు ఆ ఛాలెంజ్ ఈ ఛాలెంజ్ అంటూ దొంగ నాటకాలు ఆడుతున్నారని, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అని, ఇకనైనా మారి ప్రజా సమస్యలు పరిష్కరించే పని చెయ్యాలని



వారిని హెచ్చరించడం జరిగింది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సరఫరా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, బాధ్యత వహించడం ప్రభుత్వాల కర్తవ్యమని, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని పునరుద్ధరించి రైతులను ఆదుకోండి

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**తలకొండపల్లి మార్చ్23 (ప్రజాజ్యోతి):** కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (కేఎస్ఐ) కాలువల ద్వారా 15 రోజుల క్రితం నీటిని నిలుపుదల చేయడంతో కల్వకుర్తి నియోజకవర్గంలో వేసిన పంటలు ఎండిపోతున్నాయని,నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వేసవి కాల అసెంబ్లీ సమావేశంలో ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో వేరుశనగ వేసిన రైతులు పంట చేతికి వచ్చే సమయంలో నీటి సరఫరా నిలిపివేశారని,నీరు అందించి పంటలను కాపాడాలని వారు కోరారు.



# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం

**పేదల సొంతింటి కల నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసిన గంగారం గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్**



**మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం అని గంగారం గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం తండా ఇంద్రమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంచి పనులకు ప్రజలు ఆశీర్వాదం మంచి పనులు చేసుకుంటూ అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్ ఎం రవి ఎం శ్రీనివాస్ ఎం ధర్మ ఎం భాస్కర్ ఏం నీలియా ఎం మల్లేష్ ఏం రాజేష్ తదితులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీల అమలు కోసం బీజేవైఎం అసెంబ్లీ ముట్టడి

- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు నేతల హెచ్చరిక
- 420 హామీలపై కాంగ్రెస్‌ను నిలదీసిన బీజేపీ యువజన నాయకులు
- ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం రాజ మల్లేష్ ఘాటు వ్యాఖ్యలు
- ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు ఆందోళన ఉత్కంఠ




**మొయినాబాద్: మార్చ్ 23 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఛలో అసెంబ్లీ" కార్యక్రమం ఉద్రిక్త వాతావరణంలో సాగింది. కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ బీజేవైఎం నాయకులు అసెంబ్లీని ముట్టడించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బట్టు రాజ మల్లేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు మరియు 6 గ్యారెంటీలను అమలు చేయాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ఆందోళన తీవ్రతరం కావడంతో పోలీసులు జోక్యం చేసుకుని నాయకులను అదుపులోకి తీసుకుని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం నాయకులు మహేందర్ సేవెళ, మొయినాబాద్ మండల్ బీజేవైఎం నాయకులు వన్నాడ శివకుమార్, శ్రీకాంత్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు,

# రక్తదానం... ప్రాణదానంతో సమానం

**- యువత ముందుకు వస్తేనే ప్రాణాలకు భరోసా**

**- అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి**



**చేవెళ్ల, మార్చి 23 (ప్రజా జ్యోతి):** ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ రోగికి ఒక్క బొట్టు రక్తం ఎంత విలువైనదో మరోసారి స్పష్టమైంది. అవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన చేవెళ్ల కు చెందిన సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. సోమవారం 'చేవెళ్ల న్యూస్ గ్రూప్' వాట్సాప్ వేదికగా పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగికి అత్యవసరంగా ాం రక్తం అవసరమని సమాచారం అందింది. విషయం తెలిసిన క్షణాల్లోనే స్పందించిన జగన్నాథ్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని వైద్యుల పర్యవేక్షణలో రక్తదానం చేశారు. ఆయన చేసిన సేవతో ఓ ప్రాణానికి కొత్త ఊపిరి లభించిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... రక్తదానం అనేది మనిషి చేయగలిగే అత్యున్నత మానవతా సేవలలో ఒకటని పేర్కొన్నారు. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో రక్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల బాధను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల ఎలాంటి హాని ఉండదని, ఆరోగ్యవంతమైన వ్యక్తి కొద్దిసేపు సమయం కేటాయిస్తే మరొకరి జీవితాన్ని కాపాడగలడని తెలిపారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే ఈ మహోన్నత సేవలో ప్రతి యువకుడు భాగస్వామి కావాలని కోరారు. జగన్నాథ్ రెడ్డి సేవాస్ఫూర్తిని స్థానికులు ప్రశంసిస్తూ, ఇలాంటి సంఘటనలు యువతలో చైతన్యం కలిగించాలని ఆకాంక్షించారు. అవసర వేళ స్పందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# 6 గ్యారంటీలను అమలు చేయమని అడుగుతే అరెస్టు చేస్తారా...

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న
- తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల వీరేందర్ గౌడ్
- తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

**మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా జ్యోతి)** 6 గ్యారంటీలను అమలు చేయమని అడుగుతే అరెస్టు చేస్తారా... అని తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల వీరేందర్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు 450 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినప్పటికీ హామీలు నెరవేర్చడంలో విఫలమైంది ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులను ఎక్కడ అరెస్టులు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశానుసారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల




వీరేందర్ గౌడ్ నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి,వై శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు తూర్పు జయరాజు, జాపాల సుధాకర్, భారతీయ జనతా పార్టీ నాయకులు చేయడం జరిగింది. తెలంగాణ జనరల్ సెక్రెటరీ తుళ్ల వీరేంద్ర గౌడ్ నేతృత్వంలో పాల్గొన్న నాయకులను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగింది.

# శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలంపల్లి ఆనందం

**మోమిన్ పేట్ మార్చి 23 ప్రజా జ్యోతి )** మో మిన్ పేట్ మండల పరిధిలో గల కేసారం గ్రామపంచాయతీ కార్యదర్శి గా పదవి బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ మసియోద్దీన్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలంపల్లి ఆనందం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నీ పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ చంద్రకళ నరసింహులు, వార్డు మెంబర్లు అంజయ్య బొజ్జ సుభాష్ , పీర్ ఇపాయత్ అలీ మాజీ వార్డు మెంబర్లు బొజ్జ అనిల్ పి శ్రీకాంత్ నాయకులు మల్లేశం బషీర్ గడ్డమీది రాజు డప్పు యేసయ్య పంచలింగాల పరమేష్ డప్పు భూమయ్య గడ్డం అమీర్ రఫీ సమీర్ రిజ్వాన్ రెహాన్ , రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వికారాబాద్‌ప్రతినిధి, మార్చి 23(ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కలెక్టర్ దీపక్ తివారి సోమవారం సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు, ప్రశ్నపత్రాల భద్రత వంటి అంశాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నడుమే ప్రశ్నపత్రాల సీళ్లు తెరవాలని, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పరీక్షలు పారదర్శకంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

# మహిళలు, పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

- షీటీం ఇన్చార్జ్ శ్యాంసుందర్
- వివేకానంద కళాశాలలో షీ టీమ్స్ అవగాహన సదస్సు



**చేవెళ్ల, మార్చి 23(ప్రజా జ్యోతి):**మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, సమస్యలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని చేవెళ్ల షీ టీమ్స్ ఇంచార్జి శ్యాంసుందర్ సూచించారు. చేవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో వివేకానంద డిగ్రీ కాలేజీలో విద్యార్థుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... మహిళలు, చిన్నారులపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112కు కాల్ చేయాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930ను సంప్రదించాలని సూచించారు. బాల్య వివాహాలు లేదా చిన్నారులపై అన్యాయం జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈవ్‌టీజింగ్ ఘటనలపై చేవెళ్ల షీటీమ్ నంబర్ 8712663673కు తెలియజేయాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ షాపింగ్ సమయంలో ఫేక్ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ గేమ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో అమ్మాయిలు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంచుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. తెలియని వ్యక్తుల మెసేజ్‌లు, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదువుకోసం పంపిస్తున్నందున విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చదువును ఆయుధంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, షీ టీమ్ సభ్యులు మల్లేష్, జ్యోతి, వైద్య నాథం పాల్గొన్నారు.



## పెండింగ్ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 23(ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 135 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించి స్పష్టమైన నివేదికలు సమర్పి ంచాలని చెప్పారు. విభిన్న శాఖలకు చెందిన అధికారులను పిలిచి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ కోరారు. వారంలోపు అన్ని ఫిర్యాదులను పరిష్కరించి, అందినవి, పరిష్కరించినవి,పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే “99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంపై మాట్లాడుతూ, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు జరుగుతున్న కార్యక్రమాల ఫోటోలు, వివరాలను ప్రతిరోజూ వాట్సాప్ గ్రూ పుల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, రాజేశ్వరి, జడ్పి సీఈఓ సుధీర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మూలవిరాట్ ఊరేగింపు యాత్ర

### -ఆలయానికి చేరుకున్న సీతారాముల వారు.

### -భారీగా తరలివచ్చిన భక్తజనం



**తాండూరు మార్చ్ 23 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి ఆలయం వద్ద గల శ్రీ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన మూలవిరాట్ ఊరేగింపు యాత్ర భక్తిశ్రద్ధలతో భక్తి కీర్తనల మధ్య ఇందిరానగర్ లోని రామ మందిరం వరకు చేరుకుంది. ఆలయం వద్దకు చేరుకున్న సీతారాముల వారికి వేద పండితుల సమక్షంలో జరిగిన హోమాలు, ప్రత్యేక పూజలను అందుకున్నారు సీతారాముల వారు. తదనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి సమేతంగా లక్ష్మణ, హనుమంత స్వాముల వారి జలాధివాసం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సోమవారం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు శ్రీరామనవమి వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు చెప్పారు. ఈ వేడుకలలో స్వామి వారి భక్తులు ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో అధికారులు గొప్పలు చెబుతున్నారు

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు
- గిరిజన రైతుల దీక్షకు మద్దతు ఇచ్చిన నాయకులు
- పోలీసు బలగాలతో రైతుల్ని బెదిరిస్తే ఊరుకోం
- ప్రాణాలు పోయినా భూములు ఇచ్చేది లేదు
- కరాఖండిగా తేల్చి చెప్పిన రైతులు, నాయకులు
- స్పందించకుంటే మండల కేంద్రంలో అఖిలపక్షం ఏర్పాటు
- గ్రీన్ ఫీల్డ్ సిటీ రోడ్డు కోర్టు ఆర్డర్ కు పూర్తిగా వ్యతిరేకం
- ప్ల కార్డులతో వెల్లువెత్తిన నాయకుల, రైతుల నిరసన



**యాచారం, మార్చి 23 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ రావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అధికారులు గొప్పలు చెబుతున్నారని ఫ్యూచర్ సిటీతో రైతులు భూములు కోల్పోయాక ఫ్యూచర్ సిటీ తో అవసరం ఏముందని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ప్రశ్నించారు. మర్లకుంట తండాలో గిరిజన రైతులు చేపడుతున్న నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం ఏడవ రోజు కొనసాగగా దీక్షలకు ఫార్మసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం పనులు కొనసాగిస్తున్నారని ఇది కోర్టు ఆర్డర్ కు పూర్తిగా వ్యతిరేకం అని చెప్పారు. అసైన్డ్, పట్టా, తీసుకున్న, తీసుకోని భూముల్లో కూడా ఎలాంటి పనులు చేయొద్దని రిట్ పిటిషన్ 70 ఆఫ్ 20, 22 లేబర్ కేసులో నడుస్తూనే ఉన్నాయని చెప్పారు. భూసేకరణ చెల్లదని 2023లో హైకోర్టు నుంచి డిక్లరేషన్ లను, అవార్డులను రద్దు చేసిందని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా గ్రీన్ ఫీల్డ్ సిటీ హై వే కోసం గత ఏడాది నోటిఫికేషన్ వేశారని ఇప్పటివరకు ఇచ్చిన నోటిఫికేషన్ కు డిక్లరేషన్ లేదన్నారు. డిక్లరేషన్ ఇవ్వనందున చట్ట ప్రకారం ఆ నోటిఫికేషన్ కూడా చెల్లదని చెప్పారు. ఏ ప్రకారం రోడ్డుప్రనులు చేస్తున్నారో చెప్పాలన్నారు. పాత నోటిఫికేషన్ ప్రకారం భూసేకరణ చేస్తున్నామని ఆర్డిఓ చెబుతున్నారని ఆర్డీవోకు చట్టం తెలియదా అని ప్రశ్నించారు. ఏ విధంగా చూసినా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం పనులు చేసేది లేదని ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని, చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ ప్రభుత్వానికి చట్టమంటే రాజ్యాంగం అంటే లెక్కలేనట్లుగా వ్యవహరిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక ఫార్మాసిటీ రద్దయిందని చెబుతున్నారని కోర్టులో మాత్రం ఫార్మాసిటీ అలాగే ఉందని చెప్పారు. దాదాపు 300 ఎకరాల్లో చిన్న సన్న కారు గిరిజన రైతుల భూములు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుల భూములు తిరిగి వారికే అప్పగిస్తామని నేతలు ఎందరో హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికల్లో మాత్రమే రైతులు కనబడ్డారని జటిలమైన రైతుల భూ సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పోలీసు బలగాలచే రైతులను బెదిరించి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేయిస్తామని చెబితే రైతులు ఊరుకునేది లేదని కరాకండిగా చెప్పారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రైతులతో చర్చించే సమయం దొరకడం లేదా అని మండిపడ్డారు. రైతుల దీక్షలకు స్పందించకపోతే మండల కేంద్రంలో అఖిలపక్షం ఏర్పాటు చేస్తామని చెప్పారు. మద్దతు ఇచ్చిన వారిలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కవుల సరస్వతి, కానమోని గణేష్ తదితరులు ఉన్నారు.

# తాండూరు కళాకారుడు గుండెపోటుతో మృతి

### -శోకసంద్రంలో అభిమానులు

### --లోకం విడిచిన పోతురాజు ఇక లేరు





**తాండూరు మార్చ్ 23 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరులో భూమి వణికి పోయేలా విన్యాసాలు చేసే పోతురాజు ఇక లేరనేది అభిమానులు ర్ణించుకోలేకపోతున్నారు. ఎంతో ఆదరణ అభిమాణాలు పొందిన తాండూరు కళాకారుడు అశోక్ కుమార్ (డ్యాన్స్ మాస్టర్) ఇకలేరనేది మాటల్లో చెప్పలేనంత బాధ కనిపిస్తుంది. సోమవారం రోజు తాండూరు పట్టణం పాత తాండూరులో గల ఆయన నివాసంలో ఉన్నట్లుండి అకస్మాత్తుగా వచ్చిన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. కుప్పకూలిపోయిన కళాకారులని ప్రాణాలు దక్కించడం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఫలితం దక్కలేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తపరిచారు. అశోక్ కుమార్ మరణ వార్త విన్న స్థానికులు, అభిమానులు, తోటి కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తాండూరు పట్టణానికి చెందిన అశోక్ కుమార్ చిన్నతనం నుంచే యాలాల మండలం విశ్వనాథ్‌పూర్. అమ్మమ్మ తాతయ్యల వద్ద పెరిగాడని స్థానికులు చెప్పారు. చిన్నతనం నుంచే డాన్స్ పై ఉన్న మక్కువతో అశోక్ కుమార్ ఎంతో పట్టుదలతో జానపద నృత్యాలు, ప్రదర్శనలతో గుర్తింపు పొందారు. తాండూరులో ఫైన్ ఆర్ట్స్ కల్చరల్ అకాడమిని స్థాపించి ఎంతో మంది విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దారు.ప్రతి యేటా నిర్వహించే తెలంగాణ బోనాల జాతరలో పోతురాజు విన్యాసాలు చేసి భక్తులను ఆకట్టుకునేవారు. పోతురాజు వేషాధారణలో జాతీయ స్థాయింలో ఎన్నో ప్రదర్శనలు చేసి ప్రముఖుల నుండి అవార్డులు పొందారు. తాండూర్ నియోజకవర్గంలోని పల్లెకు వెళ్లిన డ్యాన్స్ మాస్టర్ అశోక్ కుమార్ అనే పేరు వినగానే ఆహా పోతు రాజా అనే విధంగా అభిమానం సంపాదించుకున్నాడు. సోమవారం మరణ వార్త విన్న ఎంతోమంది అభిమానులు ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# అసెంబ్లీకి కదంతొక్కుదాం.. కాంగ్రెస్ అసర్ధతను నిలదీద్దాం అసెంబ్లీ ముట్టడి జరిగి తీరుతుంది గాదె మహిపాల్ ముదిరాజ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు



**కుల్కచర్ల మండలం మార్చి23 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో నేటి చలో అసెంబ్లీ కార్యక్రమానికి పోనివ్వకుండ అర్ధరాత్రి 1:35 గంటలకు అక్రమంగా ముందస్తు అరెస్టు చేస్తున్న రేవంత్ సర్కార్ కు కొమ్ముకాస్తున్న ఖాకీలు అక్రమ అరెస్టులు వల్ల అసెంబ్లీ ముట్టడి ఆగిపోదు అని గాదె మైపాల్ ముదిరాజ్ తెలిపారుమోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ మెడలు వంచుతాం అని.సోయి తప్పి పేదల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ రేవంత్ సర్కారు మెడలు వంచే రోజులు తొందరలోనే ఉన్నాయి ఆయన తెలియజేశారు తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాలను భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారి నేతృత్వంలో బరాబర్ నిలదీస్థం బిజెపి చేపట్టిన ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులను హరిస్తూ నాలాంటి ఎంతమంది నాయకుల్ని కార్యకర్తలను అరెస్టులు చేసిన అసెంబ్లీ ముట్టడి విజయవంతం అవుతుంది. ఈ ముందస్తు అరెస్టులో భాగంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ సిహెచ్ బంధ్యయ్య, చౌడాపూర్ మండల అధ్యక్షులు బ్యాగరి శ్రీనివాస్, పి నరేష్ ప్రదాన కార్యదర్శి లను అరెస్టు చేయడం జరిగింది..

# ప్రజా తీర్పుకు విరుద్ధంగా ఎమ్మెల్యే వ్యవహారం

## - బీఆర్ఎస్ సర్పంచుల ఆగ్రహం

**పరిగి, మార్చి 23 (ప్రజా జ్యోతి):** పరిగి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వ్యవహారం ప్రజా తీర్పుకు విరుద్ధంగా ఉందని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఆరోపించారు. సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సమావేశంలో వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులపై స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివక్షత చూపుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాల అభివృద్ధికి వచ్చే నిధులు (ఎన్ఆర్‌జీఎస్) కూడా అడ్డుకుంటూ గ్రామాల అభివృద్ధిని నిలిపివేస్తున్నారని ఆరోపించారు. రంగాపూర్ సర్పంచ్ కరణం మందాకిని, తొండపల్లి సర్పంచ్ గుర్రంపల్లి కృష్ణయ్య, మిట్టకొడూర్ సర్పంచ్ మాణిక్యం, మాదారం సర్పంచ్ రాములు, కుదవన్‌పూర్ సర్పంచ్ యాదయ్య, రావులపల్లి సర్పంచ్ ఎర్రవడ్ల కృష్ణ, చిట్యాల సర్పంచ్ రాజు, బసిరెడ్డిపల్లి సర్పంచ్ మంజుల శ్రీశైలం, రూప్ఖాన్‌పేట్ సర్పంచ్ అంజమ్మ, బర్కత్ పల్లి సర్పంచ్ పాలేపల్లి బ్రహ్మరాంబ, రాఘవపూర్ సర్పంచ్ ఎర్రుల శ్రవంతి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



మేము ప్రజా తీర్పుతోనే సర్పంచులుగా ఎన్నికయ్యామని, గ్రామాల అభివృద్ధి కోసం పని చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. అయితే తమ గ్రామాలకు నిధులు మళ్లించకుండా కాంగ్రెస్‌కు చెందిన సర్పంచుల వైపు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఇకపై కూడా గ్రామాల అభివృద్ధికి సహకరించకపోతే ఎమ్మెల్యేను గ్రామాల్లోకి రానివ్వమని, పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని బీఆర్ఎస్ సర్పంచులు హెచ్చరించారు.

# పరిగిలో వీధి కుక్కల బీభత్సం...

**- నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడితో తీవ్ర గాయాలు**

**- మున్సిపల్ యంత్రాంగం ఎక్కడ? స్థానికుల ఆవేదన.!**

**పరిగి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతూ ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా బీసీ కాలనీలో చోటుచేసుకున్న తాజా ఘటన స్థానికులను తీవ్రంగా కలవరపరిచింది. సోమవారం మధ్యాహ్నం నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి చేయడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానిక నివాసి బాలయ్య కుమార్తెపై అకస్మాత్తుగా విరుచుకుపడ్డ కుక్క, చిన్నారి ముఖ భాగాన్ని కరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. రక్తస్రావం ఎక్కువగా కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చిన్నారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో పరిగి పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు బయటకు వెళ్లాలంటే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది. కాలనీల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కుక్కల వంధీకరణ (స్టెరిలైజేషన్), వ్యాక్సినేషన్ కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రమాదకరంగా మారిన కుక్కలను పట్టుకొని తరలించాలని కోరుతున్నారు. ప్రజలకు సూచనలు: చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు పంపకండివీధి కుక్కలకు దగ్గరగా వెళ్లకుండా జాగ్రత్త పడండికుక్కలు గుంపుగా కనిపిస్తే వెంటనే దూరంగా వెళ్లండిఅనుమానాస్పదంగా ప్రవర్తించే కుక్కలను వెంటనే అధికారులకు తెలియజేయాలి. పరిగిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మున్సిపల్ యంత్రాంగం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# బులెరా బోల్తా పడి ఓ యువకుడు మృతి

### ఎస్సై భరత్ భూషణ్

**మోమిన్‌పేట్. మార్చి 23( ప్రజా జ్యోతి )**

బులెరా లో గొర్రె పిల్లను నింపుకొని వెళ్తుండగా బొలెర బొలుతపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మోమిన్ పెట్ మండల పరిధి మో రంగపల్లి గ్రామ శివారులో మూలమలుపు లో చోటుచేసుకుంది ఎస్సై భరత్ భూషణ్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి అజీమ్ 30 మోమిన్ పేట సంతలో గొర్ల వ్యాపారం చేసుకుని గొర్రెలను బొలెరోలో నారాయణపేట తీసుకు వెళుతుండగా డ్రైవర్ జాగ్రత్తతో నడపడంతో మురంగపల్లి శివారు మూలమలుపులో బోల్తా పడిందని తెలిపారు అజీమ్ అక్కడనే మృతి చెందాడు గొర్ల కాపరి మధురప్ప ద్వార తెలుసుకుని అజీమ్ బావ ఫక్రుద్దీన్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు





# బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన "భగత్ సింగ్ " జయంతి

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ విప్లవ యోధులు భగత్ సింగ్ బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్ లు 1931 లాహూర్ జైల్లో ఈ ముగ్గురి వీర యోధులను ఉరివేయబడిన రోజు భగత్ సింగ్ విద్యార్థి దశలోనే విప్లవాల బాటలో ప్రయాణించాడు స్వార్థము ఎరుగని వాడు నిస్వార్ధంగా నిడంబరంగా నమ్మిన సిద్ధాంతం కోసం భగత్ సింగ్ యవ్వన దశలో తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలాడు లహూర్ జైల్లో బంధించినప్పుడు బ్యారక్లో సెల్లో ఉంచారు అయినా జైలు నాలుగు గోడల మధ్య ఉంటూనే మార్క్సిజాన్ని అధ్యయనం చేశారు భారతదేశంలో ఆర్థిక అసమానతలు పేదరికం నిరుద్యోగం పోవాలంటే మార్క్సిజం తప్ప మరో గత్యంతరం లేదని భగత్ సింగ్ తేల్చి చెప్పాడు జైలు నాలుగు గోడల మధ్య ఉంటూనే ఉరి తీయబడే ముందు ఇన్ క్విలాబ్ జిందాబాద్ అని నినాదాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు భగత్ సింగ్ 1931 మార్చి 23న ఉరి తీయబడి నేటికి కూడా భగత్ సింగ్ ప్రజల హృదయాల్లో గూడుకట్టుకొని ఉన్నాడంటే ఆయన భారత విప్లవద్యమంలో త్యాగం ఆజారామం భగత్ సింగ్ తో పాటు రాజ్ గురు సుకుదేవ్ ల స్నేహం విప్లవోద్యమంలో విడదీయరాని బంధం ఏర్పడింది ఆనాడు భగత్ సింగ్ చూపిన దారి నేటికీ సాయుధ పోరాటం నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నది ఆనాటి కాలంలో బ్రిటిష్ వలసవాదుల పెత్తనము దోపిడీ ఉండేది నేడు మన భారతదేశంలో పుట్టి మన భారతీయులనే దోపిడీకి గురి చేస్తున్నారు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా విరోచితంగా పోరాటాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి భగత్ సింగ్ తన కుటుంబాన్ని వదిలి దోపిడీ కి వ్యతిరేకంగా పోరుబాట పట్టినాడు భగత్ సింగ్ నేటి విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలకు ఒక ప్రేరణ కల్పించాడు భగత్ సింగ్ స్ఫూర్తితో వామపక్ష విద్యార్థి సంఘాలు పోరు బాటలో నడుస్తున్నాయి ఇప్పటికి భగత్ సింగ్ నేటితరం వచ్చే తరం భవిష్యత్ తరాలకు భ గత్ సింగ్ త్యాగం ఒక వసంత మేఘం లాంటిది భగత్ సింగ్ అంటే ప్రతి ఒక్క భారతీయుడు ప్రేమిస్తాడు భగత్ సింగ్ అంటే ఉదయించే సూర్యుడు ఉద్యమాల చంద్రుడు ఆ రోజుల్లో భగత్ సింగ్ ఒక కమిట్మెంట్ గా ఉన్నారు కాబట్టి ఈరోజు భగత్ సింగ్ భారత దేశ విప్లవోద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడు ఒకనాడు భగత్ సింగ్ తన వ్యవసాయ పంట వద్ద ఉన్నప్పుడు తన తండ్రితో గోధుమ పంటలో ఉండి గోధుమలను చూసి ఇవన్నీయు తుపాకి తూటాలైతే బాగుండేదని తండ్రితో ముచ్చటిస్తాడు ఊరి కొయ్యలను అవహేళన చేస్తూ ఉరితంబాన్ని ముద్దాడి నాడు మరణం అంటే లెక్క కాదని రేపటి తొలి పొద్దు సూర్యుడై వెలుగుతానని భారత దేశంలో తెలంగాణ లో అసమానతలు బహుళ జాతి ఫ్యాక్టరీల దోపిడీ ఒక మనిషి వేరొక మనిషిని దోపిడీ చేయనటువంటి సమ సమాజ స్థాపనకై పోరుబాటలో అని నడిచిన టి ఆ వీర యోధుడు భగత్ సింగ్ నేటితరం యువతి యువకులు కార్పొరేట్ కరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ నూతన ఆర్థిక విధానాలు సరళీకృత విధానాలు ప్రజలకు ఉరితాళ్లై బిగించుకున్నాయి ఏ ఐ రాకతో మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతుంది ఇప్పటికే అమెజాన్ లాంటి సాఫ్ట్వేర్ కంపెనీలో ఐదు లక్షల మంది ఉద్యోగాలను తొలగించారు భారతదేశంలో రోజురోజుకు ఉద్యోగ భద్రత లేకపోవడం ఉన్న ఉద్యోగాలను పూజించడం విద్యారంగం ప్రైవేటీకరణ బాటలో పెరిగిపోవడం విద్య నేడు మార్కెట్లో అంగడి సరుకుగా మారింది విద్యను కొనుక్కునే పరిస్థితి దాపురించింది భారత దేశంలో విద్య వైద్యం పూర్తిగా వ్యాపారంగా మారిపోయినాయి పాలకులు తమ బాధ్యతలను విస్మరించారు భగత్ సింగ్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా వర్గ పోరాటాలు బలోపేతం కావలసి ఉంది భగత్ సింగ్ ప్రతి ఒక్క భారతీయుడు ఆధార అభిమానులు పాల్గొన్నారు భగత్ సింగ్ భౌతికంగా లేకున్నా తన ఆశయాలు తన మార్గం నిరంతరం ప్రజల హృదయాలలో మెదులుతూనే ఉన్నాడు ప్రతి పోరాటాలలో భగత్ సింగ్ స్ఫూర్తి కనిపిస్తూనే ఉంది భగత్ సింగ్ జైల్లో బంధీగా ఉంటూనే మార్క్స్ రచనలు చదివాడు రష్యా విప్లవద్యమ చరిత్రను అధ్యయనం చేశాడు భారతదేశానికి ఎలాంటి పోరాటాల అవసరమో ప్రజలను చైతన్యం చేయడానికి సోషలిస్టు విప్లవ పార్టీని నిర్మించాడు పార్లమెంట్ పై బాంబులు విసిరి విప్లవం జిందాబాద్ నినాదిస్తూనే ముగ్గురు వీర యోధులు అక్కడే ఉండిపోవడంతో అరెస్టు చేసి లహూర్ జైల్లో నిర్బంధించారు లాహోర్ జైల్లో రాజకీయ ఖైదీల హక్కుల కోసం గొంతెత్తి నినాదించాడు కాల రాయబడిన ఖైదీల హక్కుల కోసం నిరసనలు నిరాహార దీక్షలు చేస్తూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానివి మెడలు వంచి ఖైదీల హక్కులను సాధించారు బ్రిటిష్ వలస వాదనలో వలస పరిపాలనలో జైల్లో అల్యూమినియం ప్లేట్లలో ఆహారాన్ని పెట్టేవారు అల్యూమినియం ప్లేట్లలో పెడితే రాజకీయ ఖైదీలు జబ్బునపడి చనిపోతారని వలసవాదుల ఒక పథకం జైల్లోనే నిరాహార దీక్షలు అమరనా నిరాహార దీక్షలు కటోర దీక్షలు 65 రోజులు నిరాహార దీక్షలు చేస్తూ కనీసం మంచినీళ్లు కూడా ముట్టకుండా దీక్ష చేయడం వల్ల పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన జతిన్ దాస్ నిరాహార దీక్ష లోనే కటోరమైన అమరనా నిరాహార దీక్షలో ఉండి జతిందాస్ వీరమరణం పొందాడు సెప్టెంబర్ 13 జైల్లో ఖైదీల హక్కుల దినోత్సవం గా ఖైదీలు జరుపుకుంటారు భగత్ సింగ్ ఏనాడు తన కుటుంబం కోసం ఆలోచించకుండా భారత దేశ ప్రజలంతా నా కుటుంబ సభ్యులేనని భావించి విప్లవోద్యమంలో అసువులు భాషలు నేడు భగత్ సింగ్ ను అన్ని రాజకీయ పార్టీలు అన్ని వామపక్ష పార్టీలు సొంతం చే స ు కో వ డా ని కి త హ త హ లా డు తు న్నా యి భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేడు దోపిడీ పీడన నిర్బంధం లేనటువంటి నవ సమాజ స్థాపనకై పోరుబాట పట్టాల్సిందే అల్లూరి వారసులు వెల్లువై తీరాలి భగత్ సింగ్ కలలు నిజమై తీరాలి సంకెళ్లు తెంచయ్య దేశాన స్వేచ్ఛ కోసం పోరాడుదాం



**సేకరణ ఆనంద నరసింహారెడ్డి**

**జర్నలిస్ట్**